

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 14 మే 2021 సంపుటి : 02 సంచిక :302 పేజీలు : 4 వెల : రూ 3-00

## కేజీహెచ్ లో కాంట్రాక్టు నర్సుల ఆందోళన

విశాఖపట్నం ఐదేళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తో న్న నర్సులనందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల, నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ కెజిహెచ్ సూపరింటెండెంట్ కార్యాల యం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసోసియే షన్ అధ్యక్షులు ఎస్కె మదీనా మాట్లాడుతూ

ఐదేళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో నర్సులుగా విధులు నిర్వహిస్తోన్న వారికి నెలకు రూ.22,500 జీతం ఇస్తున్నారని తెలిపారు. 2020 సెప్టెంబర్లో కొత్తగా తీసుకున్న కాంట్రాక్టు నర్సులకు నెలకు రూ.34 వేలు వేతనం ఇస్తున్నారన్నారు. పాత వారికి కూడా కొత్త వారికి ఇస్తున్నంత వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో జిల్లాలో 160 మంది, రాష్ట్రంలో వెయ్యి మంది నర్సులు పనిచేస్తున్నారని తెలిపారు.

# వ్యాక్సిన్ ఉత్పత్తిపై ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి



**ఇప్పుడున్న జనాభాకు ఉత్పత్తికి మధ్య అగాధం**

**రెండు కంపెనీల ఉత్పత్తులతో లక్ష్యం నెరవేరదు**

**వ్యాక్సిన్ వచ్చే వరకు జాగ్రత్తలు తప్పనిసరి**

**ఎపి సిఎం వైఎస్ జగన్ వెల్లడి**

అమరావతి,మే13 : కరోనా వ్యాక్సిన్‌పై కేంద్రం ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని ఎపి సిఎం వైఎస్ జగన్ అన్నారు. అందరికీ వ్యాక్సి÷- అందాలంటే ఇప్పుడున్న పద్ధతిలో ఉత్పత్తి చేస్తే సాధ్యం కాదన్నారు. దేశంలో 18 ఏళ్లు పైబడ్డ వారికి 172 కోట్ల టీకా డోసులు కావాలని.. ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఇచ్చింది కేవలం 18 కోట్ల టీకా డోసులు మాత్రమేనని తెలిపారు. దేశంలో కేవలం రెండు కంపెనీలే వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేస్తున్నాయని.. నెలకు 7 కోట్ల డోసులు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయని పేర్కొన్నారు. వ్యాక్సిన్ ఉత్పత్తి సామర్థ్యంపై కేంద్రం ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు. ఒకవైపు కోవిడ్‌తో యుద్ధం చేస్తూ, మనందరం సామాన్య జీవితం గడపాల్సిన పరిస్థితి ఉంది. కోవిడ్‌ను సమూలంగా తీసేయాలి అంటే, వాక్సినేషన్ ఒక్కటే అని అందరికీ తెలుసు. కానీ మన దేశంలో వ్యాక్సినేషన్ పరిస్థితి ఏమిటన్నది కూడా అందరికీ తెలుసన్నారు. దేశంలో 45 ఏళ్ల పైబడిన వారు దాదాపు 26 కోట్లు ఉంటే, వారికి రెండు డోస్‌ల చొప్పున మొత్తం 52 కోట్ల డోస్‌లు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అదే విధంగా 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉన్న వారు 60 కోట్లు ఉన్నారు. వారికి 120 కోట్ల డోస్‌లు కావాలి. ఆ విధంగా అందరికీ వ్యాక్సిన్ ఇవ్వాలంటే మొత్తం 172 కోట్ల డోస్‌లు కావాలి. కానీ ఇప్పటి వరకు కేవలం దాదాపు 18 కోట్లు మాత్రమే వ్యాక్సిన్ ఇచ్చారు. అంటే దాదాపు 10 శాతం మాత్రమే ఇవ్వగలిగామని అన్నారు. 'ఇక రాష్ట్రంలో ఫ్రంట్‌లైన్ వర్కర్లతో సహా 45 ఏళ్లకు పైబడిన వారు దాదాపు 1.48 కోట్లు ఉన్నారు. వారందరికీ దాదాపు 3 కోట్ల డోస్‌లు కావాలి. అదే విధంగా 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉన్న వారు మరో 2 కోట్లు. వారికి రెండు డోస్‌ల చొప్పున 4 కోట్లు డోస్‌లు కావాలి. ఆ విధంగా అందరికీ వ్యాక్సిన్ ఇవ్వాలంటే దాదాపు 7 కోట్ల వ్యాక్సిన్లు కావాల్సి ఉండగా, అక్షరాలా మనకు కేంద్రం సరఫరా చేసింది కేవలం 73 లక్షలు మాత్రమే. అంటే 10 శాతం కూడా మించని పరిస్థితి ఉందని వివరించారు. దేశంలో కేవలం రెండు కంపెనీలు భారత్ బయోటెక్, సీరం ఇన్‌స్టిట్యూట్ మాత్రమే వ్యాక్సీన్లు తయారు చేస్తున్నాయి. భారత్ బయోటెక్ నెలకు కోటి, సీరమ్ సంస్థ 6 కోట్లు.. రెండూ కలిపి నెలకు 7 కోట్ల వ్యాక్సీన్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయని అన్నారు. కాబట్టి కోవిడ్‌తో సహజీవనం తప్పని పరిస్థితి. ఒకవైపు కోవిడ్‌తో యుద్ధం చేస్తూ, మరోవైపు దాంతో సహజీవనం తప్పదు. మనకున్న పరిస్థితిలో మనం వేస్తున్న అడుగులు అందరూ గమనించాలన్నారు. ఒకవైపు చేయాల్సిన పనులు చేస్తూ పోయి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మాస్కులు ధరించాలి. చేతులు ఎప్పటికప్పుడు కడుక్కోవాలి. భౌతిక దూరం పాటించాలి. ఇవన్నీ మన జీవితంలో భాగం కావాలి. ఆ విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, రైతులు తమ పని చేసుకుపోవాలని జగన్ ప్రజలకు సూచించారు.

# దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు



న్యూఢిల్లీ: దేశంలో కరోనా ఉధృతి కొనసాగుతున్నది. వరుసగా రెండు రోజులు తగ్గిన కొత్త కేసులు మళ్లీ పెరిగాయి. దీంతో మరోసారి 3.5 లక్షలు దాటాయి. అదేవిధంగా మరణాలు కూడా నాలుగు వేలకు పైనే నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా గత 24 గంటల్లో 3,62,727 పాజిటివ్ కేసులు నమోదవగా, 4120 మంది మరణించారు. దీంతో మొత్తం కేసుల సంఖ్య 2,37,03,665కు చేరగా, మృతులు 2,58,317కు చేరారు. మరో 1,97,34,823 మంది బాధితులు కరోనా నుంచి కోలుకోగా, ఇంకా 37,10,525 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కొత్తగా నమోదైన పాజిటివ్ కేసుల్లో మహారాష్ట్ర, కేరళలో 40 వేల చొప్పున ఉండగా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 30 వేలకు పైగా నమోదయ్యాయి. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో 20 వేల చొప్పున ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో 15 వేలు, రాజస్థాన్‌లో 18 వేల చొప్పున ఉన్నాయి. మరో 13 రాష్ట్రాల్లో 10 వేలకుపైగా పాజిటివ్ కేసులు రికార్డయ్యాయి. ఇక దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 17,72,14,256 మందికి కరోనా వ్యాక్సిన్ పంపిణీ చేశామని తెలిపింది. ఇక డబ్ల్యూహెచ్ఓ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న కొత్త కేసుల్లో భారత్‌లోనే ఎక్కువగా ఉన్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి భారత్‌లో నమోదైన కేసులు.. ప్రపంచం మొత్తం కేసుల్లో 50 శాతానికి పైగా ఉన్నాయని పేర్కొన్నది. అంటే ఈ మూడు రోజుల్లో భారత్‌లో నమోదైన కేసుల కంటే అన్ని దేశాల్లో రికార్డయిన కేసులే తక్కువగా ఉన్నాయని వెల్లడించింది. మరణాలు కూడా మూడో వంతు ఇండియాలోనే నమోదయ్యాయని తెలిపింది. దీంతో కరోనా కేసులు, మరణాలు ఎక్కువగా సంభవించిన దేశాల్లో భారత్ అగ్రభాగంలో నిలిచిందని పేర్కొంది.

## ఏపీలో కొత్తగా 22,399 కరోనా కేసులు..

**89 మంది మృతి**

అమరావతి : కరోనా మహమ్మారి విజృంభన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతూనే ఉంది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 22,399 మంది కొవిడ్-19 బారిన పడగా 89 మంది మరణించారు. కాగా 18,638 మంది వ్యాధి నుంచి పూర్తిగా కోలుకుని డిశ్చార్జీ అయ్యారు. నూతన కేసులతో కలుపుకుని ఏపీలో కరోనా కేసులు 13,66,785కు చేరుకున్నాయి. వీటిలో యాక్టివ్ కేసుల సంఖ్య 2,01,042గా ఉంది. జిల్లాల వారీగా కొవిడ్ మరణాలు ఈ విధంగా ఉన్నాయి. విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో 11 మంది, చిత్తూరు, తూర్పుగోదావరిలో 9 మంది, కృష్ణ, ప్రకాశంలో 8 మంది, శ్రీకాకుళంలో ఏడుగురు, గుంటూరులో ఆరుగురు, నెల్లూరులో ఐదుగురు, కడప, కర్నూలు, పశ్చిమ గోదావరిలో నలుగురు, అనంతపురంలో ముగ్గురు చొప్పున మృత్యువాతపడ్డారు.



# వైఎస్సార్ రైతు భరోసా కింద నిధులు విడుదల



**నేరుగా రైతుల ఖాతాల్లోకి నగదు జమ**

**52.38 లక్షల మంది రైతులకు రూ.3,928.88 కోట్లు**

**ఖరీఫ్‌కు ముందు మొదటి విడత కింద రూ.7,500 సాయం**

**వెల్లడించిన సిఎం వైఎస జగన్**

అమరావతి,మే13 రైతన్నకు అన్ని విధాలుగా భరోసాగా నిలుస్తోన్న ఏపీ ప్రభుత్వం.. ఆర్థిక ఇబ్బందులను సైతం లెక్క చేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి గత రెండేళ్ల మాదిరిగానే మూడో ఏడాది కూడా 'వైఎస్సాఆర్ రైతు భరోసా' తొలి విడత సాయం విడుదల చేసింది. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కంప్యూటర్‌లో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, రైతులకు మేలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. 'వైఎస్సాఆర్ రైతు భరోసా' కింద మూడో ఏడాది తొలి విడత సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. 52.38 లక్షల మంది రైతులకు రూ.3,928.88 కోట్ల సాయం అందిస్తున్నామన్నారు. అర్హులైన రైతు కుటుంబాలకు ఏటా మూడు విడతలుగా రూ.13,500 సాయం అందజేస్తున్నామని తెలిపారు. ఖరీఫ్‌కు ముందు మొదటి విడత కింద రూ.7,500 సాయం అందిస్తున్నా మన్నారు. కోవిడ్ కష్టకాలంలోనూ రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తున్నామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద సాయం అందజేస్తున్నాం. దేవాదాయ భూములు సాగు చేస్తున్న రైతులకు కూడా పెట్టుబడి సాయం అందిస్తున్నాం. ఇప్పటివరకు రూ.13,101 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశాం. ఈ రోజు విడుదల చేసిన నిధులతో కలిపి మొత్తం రూ.1729 కోట్లు జమ చేశాం. 23 నెలల పాలనలో రైతులకు రూ.68 వేల కోట్లు సాయం చేశాం. రైతులకు పగటిపూట ఉచిత విద్యుత్ కోసం రూ.1700 కోట్లు కేటాయించాం. ఈ నెల 25న వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద రూ.2 వేల కోట్లు అందించనున్నాం. వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద సుమారు 38 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుందని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఒక గొప్ప కార్యక్రమాన్ని దేవుడి దయతో మీ బిడ్డగా ఈ కార్యక్రమం చేయగలుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కోవిడ్‌తో కష్టకాలం ఉన్నా, ఆర్థిక వనరులు తగిన స్థాయిలో లేకపోయినా, రైతుల కష్టాలు ప్రభుత్వ కష్టాల కంటే ఎక్కువని, వారికి ఎలాంటి కష్టం కలగకూడదని అడుగులు ముందుకు వేస్తున్నాం. అందులో భాగంగానే ఇవాళ వైఎస్సార్ రైతు భరోసా కింద 52.38 లక్షల రైతులకు రూ.3,928 కోట్ల పెట్టుబడి సాయం చేస్తున్నామన్నారు. రైతు భరోసా కింద 52.38 లక్షల రైతులకు మొత్తం రూ.17,029 కోట్లు ఈ 23 నెలల కాలంలో ఇవ్వగలిగాం. వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల కింద, గత ప్రభుత్వం వదిలిపెట్టి పోయిన బకాయిలు కూడా కలుపుకుంటే అక్షరాలా 67.50 లక్షల రైతులకు రూ.1,261 కోట్లు ఈ 23 నెలల్లోనే ఇవ్వగలిగాం. వైఎస్సార్ ఉచిత పంటల బీమా 15.67 లక్షల రైతులకు ఇప్పటి వరకు రూ.1,968 కోట్లు ఇవ్వగలిగామన్నారు. 'ప్రకృతి వైపరీత్యాల కింద పంట నష్టపోయిన 13.56 లక్షల రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఈ 23 నెలల్లో అక్షరాలా రూ.1038 కోట్లు ఇవ్వగలిగాం. ధాన్యం కొనుగోలుకు కోసం అక్షరాలా రూ.18,343 కోట్లు ఖర్చు చేశామని గర్వంగా తెలియజేస్తున్నాను. ఇతర పంటలు కూడా కొనుగోలు చేసి రైతన్నలకు తోడుగా నిలబడేందుకు ఈ 23 నెలల కాలంలో రూ.4,761 కోట్లు ఖర్చు చేయగలిగామని వివరించారు.

## కష్ట సమయం లో రాజకీయాలెందుకు బాబూ!: విజయసాయిరెడ్డి



అమరావతి మే 13 టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేశ్‌పై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విటర్ వేదికగా విమర్శలు చేశారు. 'ఇప్పట్లో ఎలక్షన్లేవీ లేవు. నువ్వుండేది రాష్ట్రం బయట. ఇక్కడ నీ పార్టీ అవసాన దశలో ఉంది. ఇలాంటి సమయంలో రాజకీయాలెందుకు బాబూ అంటూ ఎద్దేవ చేసారు. ప్రజలను భయాందోళనలకు గురిచేసి శాడిస్టు ఆనందం పొందడానికి ఇన్ని వేషాలా. వ్యాక్సిన్లు తెప్పించగలిగే పరపతి ఉంటే ప్రయత్నించు. అనవసర రచ్చ ఎందుకు.' అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. 'రుయా ఘటనను భూతద్దంలో చూపిస్తున్న పచ్చ బ్యాచ్ రమేశ్ హాస్పిటల్ లో అగ్నికి ఆహుతైన అభాగ్యుల గురించి, గోదావరి పుష్కరాల్లో బాబు 'అదృశ్య పాదాల' కింద నలిగి ప్రాణాలు కోల్పోయిన 30 మంది గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రజలంతా ప్రశ్నిస్తున్నారు. జవాబు చెప్పడానికి ఏదైనా పాయింటు ఉందా మీ దగ్గర. నక్కపిల్ల పుట్టి 4 వారాలు కాలేదు, ఇంత పెద్ద గాలివాన జీవితంలో చూడలేదన్నదట. చిట్టి నాయుడు వ్యవహారం అలాగే ఉంది. సమీక్షలు, పరిపాలన గురించి సలహాలు ఇచ్చే స్థాయికి నువ్వింకా ఎదగ లేదు మాలోకం. ఇక్కడికొచ్చి ఒక హాస్పిటల్ ను దత్తత తీసుకుని సేవ చేయి. సొల్లు కబుర్లు మానేసి.' అంటూ విజయసాయిరెడ్డి మండిపడ్డారు.

## పీఎం మిస్సింగ్ : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కనిపించడం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో వ్యాక్సిన్లు, ఆక్సిజన్, మందులతో సహా ప్రధాని మోదీ కనిపించకుండాపోయారని, మనకు మిగిలినవి సెంట్రల్ విస్టా ప్రాజెక్టు, మోదీ ఫొటోలేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ప్రతి రోజూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొంటున్న తీరుపై రాహుల్ తీవ్ర ఆగ్రహం ప్రకటిస్తున్నారు. కోవిడ్ రోగులు ఆక్సిజన్, మందులు అందుబాటులో లేకపోవడంతో నానా కష్టాలు పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు. దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ చేసేందుకు వ్యాక్సిన్లు కూడా అందుబాటులో లేవని, కోవిడ్ రెండో ప్రభంజనంతో కేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాహుల్ గాంధీ గురువారం ఇచ్చిన ట్వీట్‌లో, "వ్యాక్సిన్లు, ఆక్సిజన్, మందులతో సహా ప్రధాన మంత్రి కూడా కనిపించడం లేదు. ఇక మిగిలినవి సెంట్రల్ విస్టా ప్రాజెక్టు, మందులపై జీఎస్‌టీ, అక్కడా ఇక్కడా ప్రధాన మంత్రి ఫొటోలు మాత్రమేవవ అని పేర్కొన్నారు.

## కొవిషీల్డ్ రెండో డోసు 12 - 16 వారాల మధ్యనే..!



న్యూఢిల్లీ : ఓ వైపు కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతుంటే.. మరో వైపు వ్యాక్సిన్ల కొరత దేశాన్ని వెంటాడుతోంది. ఈ క్రమంలో వ్యాక్సిన్ల కొరత తీవ్రంగా ఉండటంతో.. మొదటి డోసు, రెండో డోసు మధ్య గడువును పెంచేందుకు నిపుణులు పరిశీలిస్తున్నారు. అయితే కొవిషీల్డ్ రెండో డోసు వ్యవధిని 12 నుంచి 16 వారాలకు పెంచొచ్చని ప్రభుత్వ ప్యానెల్ సిఫార్సు చేసింది. కొవిషీల్డ్ టీకాల కోసం డిమాండ్ పెరగడం, సీరం సంస్థ డిమాండ్‌కు అనుగుణంగా తక్కువ సమయంలో ఉత్పత్తి చేయకపోవడంతో.. మొదటి, రెండో డోసుల మధ్య గడువును పెంచేందుకు ప్రభుత్వ ప్యానెల్ సిఫారసు చేసింది. అయితే దీని వల్ల ఎలాంటి సమస్య ఉత్పన్నం కాదు అని తెలిపింది. కొవిషీల్డ్ వ్యాక్సిన్ తొలిసారి వచ్చినప్పుడు రెండో డోసును 4 నుంచి 6 వారాల మధ్య తీసుకోవాలని సూచించారు. ఆ తర్వాత గత ఏప్రిల్‌లో ఇది 6-8 వారాల మధ్య అయితే వ్యాక్సిన్ మరింత మెరుగ్గా పని చేస్తుందంటూ కేంద్రం ప్రకటించింది. గత మార్చి నెలలో లాన్సెట్‌లో ఓ అధ్యయనాన్ని ప్రచురించారు. దాని ప్రకారం కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను 12 వారాల తర్వాత తీసుకుంటే సామర్థ్యం 81.3 శాతంగా ఉన్నట్లు గుర్తించారు. అదే ఆరు వారాలలోపు తీసుకుంటే మాత్రం సామర్థ్యం 55.1 శాతంగా మాత్రమే ఉందని పరిశోధకులు వెల్లడించారు. ఇక బ్రిటన్, బ్రెజిల్‌లలో జరిగిన చివరి దశ ట్రయల్స్‌లో వ్యాక్సిన్ సామర్థ్యం 90 శాతం దాకా ఉంటున్నట్లు తేలింది. అయితే అది జరగాలంటే ముందు సగం డోసు ఇచ్చి నెల తర్వాత మొత్తం డోసు ఇవ్వాల్సి ఉంటుందని ఈ ట్రయల్స్ తేల్చాయి. ఇక ఇప్పటికే యూకే, కెనడాలాంటి దేశాలు 12 వారాలు, 16 వారాల తర్వాత రెండో డోసు ఇస్తున్నాయి. రెండో డోసుల మధ్య ఎక్కువ సమయం ఉంటే మెరుగైన ఫలితాలు వస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇండియాలోనూ ఇదే అమలు చేస్తే వ్యాక్సిన్ల కొరతను కాస్తయినా అధిగమించే వీలుంటుంది. రెండో డోసు తీసుకునే వాళ్లు మరికొంత ఎక్కువ కాలం వేచి ఉండాల్సి రావడంతో ఆ మేరకు మరికొంత మందికి తొలి డోసు వేసే అవకాశం దక్కుతుంది. ఇలా వ్యాక్సిన్ల కొరతకు కాస్త చెక్ పెట్టవచ్చు. ఎక్కువ గ్యాప్ తర్వాత రెండో డోసు తీసుకుంటే ఎక్కువ రక్షణ ఉండటంతోపాటు ఆలోపు కనీసం ఒక్క డోసు తీసుకున్న వారు కాస్తయినా సురక్షితంగా ఉంటారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు వాయిదా

హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. కరోనా దృష్ట్యా ఎన్నికలు వాయిదా వేస్తున్నట్టు కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. పరిస్థితులు మెరుగుపడిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపింది. మే 31తో ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు.. జూన్ 3తో తెలంగాణలోని ఆరు స్థానాలు ఖాళీ కానున్నవి. తెలంగాణలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, సభ్యులు కడియం శ్రీహరి, ఫరీరుద్దీన్, ఆకుల లలిత, బోడకుంటి వెంకటేశ్వర్లు పదవీ కాలం పూర్తి అవుతుంది. గవర్నర్ కోటాలో భర్తీ అయిన ప్రొఫెసర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి స్థానం సైతం జూన్ 16న ఖాళీ కానున్నది. గవర్నర్ కోటా కింద భర్తీ చేసే స్థానానికి రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించిన వ్యక్తి ఎమ్మెల్సీ అవుతారు. ఎమ్మెల్యే కోటా స్థానాలకు శాసనసభ్యుల ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు.



# సంపాదకీయం

శుక్రవారం 14 మే 2021

## దయనీయ పరిస్థితిలో నూట ముప్పై ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ

ఇదివరకు కాంగ్రెసు పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశమంటే క్యాబినెట్ కంటే హడావిడి ఉండేది. సీడబ్ల్యూసీలో సభ్యత్వమంటే ముఖ్యమంత్రి హోదాకంటే ఘనతగా భావించేవారు అది గత వైభవం. ఇప్పుడు అసలు వర్కింగ్ కమిటీ సభ్యులెవరో కూడా పార్టీ కార్యకర్తలకే పెద్దగా తెలియదు. గుట్టుచప్పుడు కాకుండా తాజా పరాజయాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. షరా మామూలే వరస అపజయాలపై అగ్రనాయకురాలైన సోనియా గాంధీ అసంతృప్తి వెలిబుచ్చారు. పార్టీ నాయకుల నుంచి నివేదిక కోరారు. పార్టీ వ్యవహారాలు ఎంత రొటీన్ గా మారిపోయాయనేందుకు ఇదొక ఉదాహరణ. నివేదికతో మమ అనిపించేస్తారన్నమాట. వర్కింగ్ కమిటీ కార్యాచరణ ఏమిటనేది మాట మాత్రంగానూ ప్రకటించలేదు. రాష్ట్రాల వారీ నాయకత్వ మార్పులకు, నూతన నాయకత్వాన్ని నెలకొల్పుకునేందుకు, మొత్తంగా పార్టీ ప్రక్షాళనకు టువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏదో తూతూ మంత్రంగా , మొక్కుబడిగా నివేదిక కోరి సరిపెట్టేశారు. గతంలో పరాజయాలపై కూడా ఇదే తరహా నివేదికలను అధిష్ఠానం తెప్పించుకుంది. ఏమేరకు చర్యలు తీసుకున్నారంటే సమాధానం దొరకదు.కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది. 135 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెసు అక్కడక్కడ నామమాత్రంగా మిణుకు మిణుకు మంటోంది. చేసిన తప్పేమిటో పార్టీలోని అగ్రనాయకులకు అంతుపట్టడం లేదు. నిజానికి మన్మోహన్ సింగ్ హయాంలో దేశంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. 2008 లో అంతర్జాతీయంగా ఏర్పడిన సంక్షోభాన్ని సైతం తట్టుకోగలిగింది. అయినా ప్రజలు తిరస్కరించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ లు ఇందుకు కారణం కానేకాదు. చిదంబరం మొదలు అగ్రనాయకులంతా విజృంభించి అక్రమాలకు, అవినీతికి తెర లెత్తేశారు. ఇక మిత్రపక్షాల సంగతి సరేసరి. అవినీతి రాజాలు అడ్డగోలుగా రెచ్చిపోయారు. చర్యలు తీసుకోవడంలో సోనియా ఉదాసీనంగా వ్యవహరించారు. మన్మోహన్ మాట్లాడలేకపోయారు. ప్రతిపక్ష బీజేపీ దానిని సరైన రీతిలో వినియోగించుకుని అధికారంలోకి వచ్చి కూర్చుంది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చాలా కాలం పార్టీ పట్ల నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. తీరా ఇప్పుడు కొంత చొరవ చూపుతున్నారు. కానీ ఇప్పటికే ఆలస్యమైపోయింది.నిజమైన ప్రజాస్వామ్యం నిలవాలంటే బలమైన ప్రతిపక్షం ఉండాలి. దేశ ఆర్థిక పరిస్థితి దిగజారి, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నా బీజేపీ పలు రాష్ట్రాల్లో నెగ్గుకొస్తోంది. ప్రత్యామ్నాయంగా కాంగ్రెసు విఫలమవుతోంది. తాజాగా సాగిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో గెలిచేందుకు బలమున్నా చేజార్చుకుంది. పుదుచ్చేరిలో నిన్నామొన్నటి వరకూ అధికారంలో ఉంది. సంప్రదాయకంగా కేరళలో ఈసారి కాంగ్రెసు నేతృత్వంలోని యూడీఎఫ్ గెలవాలి. అలాగే అసోంలో బలమైన కూటమి కట్టడం ద్వారా గెలిచేందుకు అవకాశముందని అంచనా వేశారు. అన్ని చోట్లా ఫెయిల్ అయ్యింది . పైపెచ్చు పెద్ద రాష్ట్రమైన పశ్చిమబెంగాల్ లో ప్రతిపక్ష స్థానం నుంచి ఊడ్చి పెట్టుకుపోయింది. తమిళనాట డీఎంకేకు తోకగా కొనసాగడమే తప్ప సొంత బలం కాదది. భావి వారసులు అయిన రాహుల్ , ప్రియాంకలు ఈ దఫా ఎన్నికల్లో గట్టిగానే పనిచేశారు. గెలుపు అవకాశాలున్న కేరళ, అసోం ల బాధ్యతలను ఇద్దరూ పంచుకున్నారు. ఆ రెండు రాష్ట్రాలపైన బీజేపీ అగ్రనాయకత్వం పెద్దగా దృష్టి పెట్టలేదు. అసోం బీజేపీ గెలుపునకు స్థానిక నాయకత్వమే కారణం. కేరళ లో పెద్ద స్కోరు రాదని బీజేపీకి తెలుసు . అందుకే దానిని కూడా వదిలేసింది. కమలం అగ్రనాయకులందరూ పశ్చిమబెంగాల్ పైనే ఫోకస్ పెట్టారు. ఇది కాంగ్రెసు పార్టీకి మంచి చాన్సు . అయినా కేరళ, అసోం లలో సానుకూల ఫలితాలు తెచ్చుకోలేకపోయింది.ఓడిపోయిన ప్రతిసారీ నివేదికలు తెప్పించుకుంటే సరిపోదు. గతంలో వచ్చిన నివేదికలపై చర్యలు తీసుకుని ఉంటే పార్టీ శ్రేణులు, నాయకులు క్రమశిక్షణతో ఉంటారు. అందులోనూ జనరేషన్ ఛేంజ్ పార్టీలో కనిపించడం లేదు. బీజేపీలో ఇప్పటికే రెండో తరం నాయకత్వం రాష్ట్రాల్లో వచ్చేసింది. యడియూరప్ప వంటి ఒకరిద్దరు తప్ప మొత్తంగా రాష్ట్రాల నాయకత్వంలో మార్పు కనిపిస్తోంది. జాతీయ స్థాయిలోనూ పెద్దలందర్నీ పక్కన పెట్టేశారు. రాజ్ నాథ్ సింగ్ వంటి వారు లాంఛనంగా మిగిలిపోయారు. కాంగ్రెసు మాత్రం ఈ తరహా ప్రయోగాలు చేయలేకపోతోంది. పాత తరం పెద్దలు పార్టీ పదవులను పట్టుకుని వేలాడుతున్నారు. రాష్ట్రాల్లో యువతకు అవకాశం ఇవ్వడం లేదు. ఒకవేళ బీజేపీ తప్పుల కారణంగా ఆ పార్టీ ఓడిపోయి, కాంగ్రెసు అధికారంలోకి వస్తే మళ్లీ పదవులు తామే అనుభవించాలని వృద్ధ నాయకులు కలలు కంటున్నారు. ఫలితంగా కాంగ్రెసు ఎప్పటికీ అధికారంలోకి రాలేని వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ఈ నాయకుల అక్రమాలు, అవినీతి ప్రజలకు తెలుసు. కాబట్టి వీరికంటే బీజేపీయే నయమనుకుంటున్నారు. నిజంగానే పార్టీ బాగుపడాలి. సరిదిద్దుకోవాలనుకుంటే రాష్ట్రాల నాయకత్వ ప్రక్షాళన జరగాలి. దానికి నివేదికలు అవసరం లేదు. ప్రజలిస్తున్న తీర్పులు సరిపోతాయి.

## చంద్రబాబుకు వరుస కేసులు



విజయవాడ, మే 13, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై వరుస కేసులు నమోదవుతూనే ఉన్నాయి. తాజాగా మరో రెండు కేసులు నమోదయ్యాయి. కరోనాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనే ఈ కేసులు పెట్టడం జరుగుతూ ఉంది. గుంటూరు, నరసరావుపేట పోలీస్ స్టేషన్లలో తాజాగా కేసులు నమోదయ్యాయి. కర్నూలు జిల్లాలో ప్రమాదకరమైన ఎన్440కె రకం వేరియంట్ వెలుగుచూసిందని, ఇది సాధారణ వైరస్ కంటే 10-15 రెట్లు ఎక్కువ ప్రభావం చూపిస్తోందని చంద్రబాబు ట్వీట్లు చేశారు. కొన్ని వ్యాఖ్యలు కూడా చేశారు. అయితే అలాంటి రకమేదీ లేదని ప్రభుత్వం చెప్పింది. దీంతో పలు చోట్ల కేసులు నమోదు చేస్తూ ఉన్నారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారహితమైనవని, ప్రజల్లో మానసిక వేదన, అధైర్యం కల్పించాయని న్యాయవాది పచ్చల అనిల్ కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు గుంటూరులోని అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నరసరావుపేటలోనూ చంద్రబాబుపై మరో కేసు నమోదైంది. ఇది కూడా కరోనాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఫిర్యాదే..! చంద్రబాబు, ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు కలిసి కరోనాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ న్యాయవాది రాపోలు శ్రీనివాసరావు చేసిన ఫిర్యాదుపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కర్నూలులో కూడా చంద్రబాబుపై కేసు నమోదైన సంగతి తెలిసిందే..! మరోవైపు చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో కొవిడ్ స్థితిగతులపై ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. కరోనా నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని, తాజా పరిణామాలపై చర్చించడానికి అఖిలపక్షం ఏర్పాటు చేయాలని అన్నారు. కరోనా బాధితులకు ఇస్తున్న సాయం, ఇతర అంశాలపై జగన్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని.. ఆక్సిజన్ అందక మరణించిన వారి సంఖ్య విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అన్నారు.ప్రతి ఒక్కరికీ కరోనా టీకా ఇచ్చేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని.. కరోనా మృతుల అంత్యక్రియలకు రూ.15 వేలు సాయం చేస్తామన్న సర్కారు, తన మాట నిలుపుకోవాలని అన్నారు. కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన వారికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం చేయాలని సూచించారు. కరోనా సంక్షోభ సమయంలో వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. మైలేజ్ పెంచుతున్న వైసీపీతెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పుడు అన్ని రకాలుగా కష్టాల్లో ఉన్నారు. పార్టీ నేతల సహకారం కొరవడటం, వరస అపజయాలు ఆయనను రాజకీయంగా ఇబ్బంది పెడుతున్నాయి. అయితే ఈ పరిస్థితుల్లో చంద్రబాబుకు వైసీపీయే ఎక్కువ మైలేజీ ఇస్తున్నట్లుంది. చంద్రబాబు వల్లనే వ్యాక్సినేషన్ కోసం ఆసుపత్రుల వద్ద బారులు తీరారని వైసీపీ నేతలు చెప్పడం ఖచ్చితంగా ఆయనకు ప్లస్ పాయింట్ అవుతుంది.చంద్రబాబు వ్యాక్సినేషన్ పైనే ఎక్కువ విమర్శలు చేస్తున్నారు.అదిరాష్ట్ర పరిధిలోని అంశం కాదని తెలిసినా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు చంద్రబాబు పదే పదే వ్యాక్సినేషన్ విషయంలో వైసీపీ విఫలమయిందని విమర్శలు చేస్తున్నారు. అయితే దీనిని పెద్దగా పట్టించుకోకుండా ఉండి ఉంటే వైసీపీకి గౌరవంగా ఉండేది. కానీ చంద్రబాబు చేస్తున్న విమర్శలకు ప్రతి విమర్శలు చేయడం ఆయనకే అనుకూలంగా మారింది.చంద్రబాబు మాటలు విని జనం వ్యాక్సినేషన్ కేంద్రాల వద్ద క్యూ కడుతున్నారంటే ప్రజల్లో ఆయన మాటకు విలువ ఉన్నట్లే కదా? జగన్ నుంచి మంత్రుల వరకూ వ్యాక్సిన్ తమ పరిధిలో లేదని చెబుతున్నా జనం వాటిని పట్టించుకోవడం లేదన్న మాటేగా? ఇదే ప్రస్తుతం వైసీపీలో చర్చ జరుగుతుంది. చంద్రబాబు వ్యాక్సినేషన్ విషయంలో ఒక వ్యూహం ప్రకారం ప్రభుత్వంపై దాడి చేస్తున్నారని తెలిసినా ఆయన ట్రాప్ లో వైసీపీ నేతలు పడిపోయారనే అనిపిస్తుంది. చంద్రబాబు మరింతగా వ్యాక్సినేషన్ విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్లను రాష్ట్రాలకు కేటాయిస్తుంది. ఇది కనీస పరిజ్ఞానం ఉండే వారికి ఎవరికైనా తెలుసు.చంద్రబాబు పదే పదే అదే విమర్శలు చేస్తున్నారంటే తెలియక కాదు.ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లో పెట్టాలనే ఉద్దేశ్యమే. అది వదలేసి వైసీపీ నేతలు చంద్రబాబు వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఇవ్వడం, ఆయనపై కేసులు నమోదు చేస్తుండటంతో వైసీపీ ఖచ్చితంగా చంద్రబాబుకు పోయిన ఇమేజ్ ను తెచ్చిపెడుతుందనే చెప్పాలి.

## వ్యాక్సిన్ తో టీడీపీ సహజీవనం

గుంటూరు, మే 13, (న్యూస్ పల్స్)ఈ దేశంలో కరోనా కేసులు ఎన్ని. మరణాలు ఎన్ని. వ్యాక్సినేషన్ ఎంతమందికి వేశారు. రెండు డోసులు పూర్తి అయిన వారు ఎందరు. దేశాన వ్యాక్సిన్ల ఉత్పత్తి సామర్థ్యం ఎంత. ఇవన్నీ బుర్రకు అర్థం కాని లెక్కలు. ఇక టీకాల పంపిణీ విషయాన్ని తన చేతుల్లోనే ఉంచుకున్న కేంద్రం రాష్ట్రాలు ఎన్ని డిమాండ్లు పెట్టినా తమకు తోచినట్లుగానే పంపుతోంది అన్న విమర్శలు అయితే ఉన్నాయి. ఈ తీరున అయితే ఏ రాష్ట్రం కూడా మొత్తం జనాభాకు టీకాలు ఇవ్వాలంటే ఏళ్ళూ ఊళ్ళూ గడచిపోతాయి. దాంతోపాటు మేజర్ సెక్షన్ కి టీకాలు ఇవ్వాల్సిన బాధ్యతను పూర్తిగా రాష్ట్రాల మీద పెట్టేసి కేంద్రం చేతులు దులిపేసుకుంది.ఎపుడైతే రాష్ట్రాల మీద 18 ఏళ్ళ నుంచి 45 ఏళ్ల లోపు వారికి టీకాలు ఇచ్చే విధానాన్ని పెట్టేశారో అక్కడి విపక్షాలకు ముఖ్యమంత్రులు టార్గెట్ అయిపోయారు. అంతకంతకు పెరుగుతున్న కరోనా కేసుల నేపధ్యంలో ఒక్కసారిగా టీకాలకు డిమాండ్ వచ్చిపడింది. కొంటామన్నా కూడా సరిపడా టీకాలు ఇచ్చే సీన్ లేదు. మరో వైపు చూస్తే నత్తనడకగా వ్యాక్సినేషన్ సాగుతోంది. దీంతో ఆయా రాష్ట్రాల విపక్షాల చేతికి కోరి మోడీ ఆయుధాన్ని ఇచ్చారా అన్న చర్చ వస్తోంది. ఒక్క వ్యాక్సిన్ విషయంలోనే చంద్రబాబు జగన్ సర్కార్ ని చెడుగుడు ఆడుకుంటున్నారు. 18 ఏళ్ళ లోపు వారికి టీకాలు జనాలకు ఎందుకు ఇవ్వడంలేదు అంటూ లాజిక్ పాయింట్లు లాగుతున్నారు. ఆయనకు టీకాల కొరత విషయంతో సంబంధం లేదంతే.దీంతో జగన్ ఈ తలకాయ నొప్పి భరించలేక గ్లోబల్ టెండరి కి వెళ్ళి అయినా బయట దేశాలలో తయారు చేసే వ్యాక్సిన్ ని కొని తమ రాష్ట్రంలో వేయించాలని అనుకుంటున్నారు. ఆ విధంగా అమెరికా వ్యాక్సిన్ ఫైజర్, రష్యా ప్రొడక్షన్ స్పుత్నిక్ వంటి టీకాలను పెద్ద ఎత్తున కొనాలని కూడా ఆలోచన చేస్తున్నారు. అయితే ఇది పూర్తిగా అంతర్జాతీయ వ్యవహారం. దానికి కేంద్రం అనుమతి తప్పనిసరిగా ఉండాలి. దేశంలో జగన్ ఒక్కరే కాదు, మహారాష్ట్ర, యూపీ సర్కార్ కూడా గ్లోబల్ టెండరింగ్ కి వెళ్తామని అంటున్నాయి. కానీ దీని మీద కేంద్రం ఏ నిర్ణయం తీసుకోలేదు. దాంతో అది అంత సులువు కాదు అనే తెలుస్తోంది.కరోనా తో సహజీవనం చేయాల్సిందే అని జగన్

గత ఏడాది ఎవరూ కనుగొనని మాటను చెప్పి షాక్ తినిపించారు. అయితే చంద్రబాబు టీడీపీ మాత్రం వ్యాక్సిన్ తో సహజీవనం చేయడానికే నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది. ఏపీలో అయిదు కోట్ల మంది జనాభా ఉన్నారు. వారిలో 18 లోపు వారిని మినహాయించినా కూడా మూడున్నర కోట్ల మందికి టీకాలు ఇవ్వాల్సిందే. ఇప్పటికి రెండు డోసులు అయిన వారు 30 లక్షలు కూడా దాటలేదు. అంటే టార్గెట్ బహు దూరంలో ఉంది. దాంతో ఏపీ సర్కార్ ని రఫ్ఫాడించేందుకు వ్యాక్సిన్ ఇపుడు చంద్రబాబుకు సరికొత్త బలంగా మారుతోంది. అలా యాంటీ బాడీస్ టీడీపీలో డెవలప్ అయితే మాత్రం వచ్చే ఎన్నికల్లో ధీటైన పోరుకు రెడీ అయినా ఆశ్చర్యం లేదు మరి. మొత్తానికి జగన్ కి ఈ టీకా తాత్పర్యం వెనక ఉన్న సిసలైన రాజకీయమే అర్ధం కావాలేమో.

## వక్ఫ్ భూములపై డిజిటల్ నిఘా

తిరుపతి, మే 13, (న్యూస్ పల్స్)వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. వక్ఫ్ భూములు, స్థలాలను రీ సర్వే చేసి, డిజిటలైజ్ చేసేందుకు చర్యలు చేపట్టింది. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వేలాది ఎకరాల వక్ఫ్ భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. వాటిని పరిరక్షించేందుకు చర్యలు చేపట్టకపోవడంతో టీడీపీ నాయకులు ఎక్కువగా ఆక్రమించుకున్నారు. వక్ఫ్ గెజిట్, రికార్డుల్లో ఉన్నప్పటికీ సబ్ డివిజన్‌లు, సర్వే నంబర్లు మార్పు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మసీదులు, దర్గాల నిర్వహణ కోసం ముస్లిం పెద్దలు, దాతలు వక్ఫ్‌కు ఇనాంగా ఇచ్చిన ఆస్తులను అప్పనంగా కాజేసి సొంత ఆస్తుల్లా అనుభవిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22,553 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. విలువైన స్థలాలు కబ్జాకు గురయ్యాయి. వీటి విలువ రూ.2,500 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.వక్ఫ్ ఆస్తులు కర్నూలు జిల్లాలో అత్యధికంగా ఉండగా ఆక్రమణల్లో చిత్తూరు మొదటి స్థానంలో ఉంది. కర్నూలు జిల్లాలో 22,599.89 ఎకరాల వక్ఫ్ భూములు ఉన్నట్లు గెజిట్‌లో పేర్కొన్నారు. గెజిట్‌లో లేని భూములు మరో పది వేల ఎకరాల దాకా ఉంటాయి. చిత్తూరు జిల్లాలో మొత్తం 6,671 ఎకరాలు ఉండగా ఏకంగా 5,162.99 ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. గెజిట్?1963 ప్రకారం 13 జిల్లాల్లో 3,502 మసీదులు, దర్గాలు, ఇతర సంస్థలకు చెందిన భూములు 65,260.97 ఎకరాలున్నాయి. గెజిట్‌లో లేని భూములు మరో 20వేల ఎకరాల దాకా ఉంటాయి. ఒకసారి వక్ఫ్‌లోకి వస్తే శాశ్వతంగా వక్ఫ్‌లోనే అనే చట్టం ఉన్నా ఆక్రమణలు మాత్రం యథేచ్ఛగా కొనసాగాయి. రాష్ట్రంలో 22,553.06 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు లెక్కలు చెబుతున్నాయి. వీటి విలువ రూ.2,500 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు సిబ్బంది కొరత వేధిస్తోంది. అక్రమార్కులు అడ్డదారుల్లో ఆక్రమించుకుని అనుభవిస్తున్నారు. కొందరు ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటుండగా మరికొందరు అనుభవదారులమంటూ కోర్టుకెళు_న్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రీ సర్వే, డిజిటలైజేషన్ చేయిస్తోంది. ఇప్పటికే జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విధివిధానాలు జారీ చేసింది. ఇందుకు గ్రామ/వార్డు సచివాలయాల్లో సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, రెవెన్యూ సెక్రటరీల సహకారం తీసుకోనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే ఆక్రమణలకు గురైన ఆస్తులు తిరిగి స్వాధీనం కావడంతో పాటు భద్రంగా ఉంటాయని భావిస్తున్నారు.

## ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి : డిప్యూటీ సి ఎం

చిత్తూరు, మే 13 ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన నవరత్నాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ వాణిజ్య పన్నుల శాఖామాత్యులు కె. నారాయణస్వామి పేర్కొన్నారు. గురువారం వెలగపూడిలోని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో వరుసగా మూడవ ఏడాది వై.ఎస్.ఆర్ రైతు భరోసా - పి.ఎం. కిసాన్ పథకం కింద 2021 - 22 సంవత్సరానికి గాను మొదటి విడత లబ్ధిని రైతుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్ మరియు చంద్రగిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఇందులో భాగంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడంతో పాటు అధునాతన పద్ధతుల ద్వారా లాభసాటి వ్యవసాయం చేయడం పై అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా రూ.13,500/- రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతున్నదని, రైతులకు లబ్ధి చేకూరేలా, కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ కష్టపడి పని చేస్తున్న జిల్లా యంత్రాంగాన్ని, డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ప్రభుత్వ విప్ మరియు చంద్రగిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత సువిశాల భారతావనిలో ఎంతో మంది ముఖ్యమంత్రులు అనేక రాష్ట్రాలలో పరిపాలించారని, రైతును రాజును చేసిన ఒకే ఒక ముఖ్యమంత్రి, మహనీయుడు దివంగత నేత వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని, పాత బకాయిలను రద్దు చేసి ఉచిత విద్యుత్ ను ఇస్తూ, 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తూ, రైతు ధైర్యంగా పొలానికి వెళ్ళే పరిస్థితిని తెచ్చిన ముఖ్య మంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని, ఆ తరువాత ఆ తండ్రి ఆశయాలకు వారసుడిగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నేను ఉన్నానని, రైతుల కష్టాలను తెలుసుకుని, రైతులకు భరోసాగా ఉంటూ రైతు రాజ్యాన్ని తీసుకుని వచ్చేందుకు ప్రతి ఖరీఫ్ కు, రబీకి సహాయం అందించేందుకు రైతు భరోసా పథకంను అమలు చేస్తూ రైతుల పక్షపాతిగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు.

## మంత్రి అనిల్ ది దురంహంకారం


నెల్లూరు నెల్లూరు జాయింట్ కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సీఐ వేమారెడ్డి ల బదిలీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ దురంహంకా రానికి నిదర్శనమని నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి విమర్శించారు.ఇసుక దోపిడీని అడ్డుకో వడంతోనే అధికారులను బదిలీ చేశారని ఆరోపించారు.రాష్ట్రంలో రెడ్డి సామాజికవర్గం ఎక్కువగా ఉన్న జిల్లా నెల్లూరు జిల్లా అని,దాన్ని గుర్తించి అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరగాలని భావించిన పవన్ కళ్యాణ్ ఇక్కడ రెడ్డి సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని చెప్పారు. జిల్లాలో పని చేస్తున్న అధికారులపైనే తీవ్రంగా వేధింపులు జరుగుతున్నా యని,మంత్రి అనిల్ కు జిల్లా మొత్తాన్ని ఇష్టప్రకారం దోచుకోమని, ఆ దోపిడీ లకు అడ్డొచ్చిన అధికారులను బదిలీ చెయ్యడం సరి కాదని అన్నారు.

## దోస్తు లు...ఏమైపోయారో

తిరుపతి, మే 13, (న్యూస్ పల్స్)టైం చూసి తప్పించుకుంటారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఎందుకంటే అధికారంలో ఉన్నారు కాబట్టి.. ప్రజల్ని కాపాడుకోవాలి. ఆ విషయంలో జగన్ ఎంత వరకు చేస్తున్నారు అన్నది అందరికీ తెలిసిందే. ఆయన చేతనైన కాడికి చేస్తున్నారు. వీలు కాని విషయాల్లో ప్రతి పక్షం, ప్రజల నుంచి నానా మాటలూ పడుతున్నారు. అందులో ఎలాంటి మొహమాటమూ లేదు. కానీ.. ఏపీ బీజేపీ లీడర్లు ఏం చేస్తున్నారు అన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది. వైసీపీ నే కాదు. ఇప్పుడు బీజేపీ బాధ్యత కూడా ఉంటుంది కదా. ఓట్ల కోసమే ప్రజల్లోకి వెళ్తారా బీజేపీ లీడర్లు. ప్రజల్ని పట్టించుకోరా. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ లీడర్లు ఏం చేస్తున్నారు. ఏపీ కోసం ఏమైనా చేస్తున్నారా లేదా. తెలంగాణ లాగే మేం కూడా పవర్ చూపిస్తాం అన్నారు కదా బీజేపీ లీడర్లు.. ఇప్పుడేమైంది. అంతేనా. తెలంగాణ నుంచి వచ్చి మరీ.. ఏపీ జనాల్ని ఓట్లు అడిగారు కదా. బైబిల్ కావాలా.. భగవద్గీత కావాలా అంటూ డైలాగులు దంచిన లీడర్లు కూడా ఉన్నారు కదా. వాళ్లంతా ఏమై పోయారు. ప్రజల కోసం అది చేస్తాం ఇది చేస్తాం అన్నారు కదా. ఇప్పుడేం చేస్తున్నారు అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇక పవనాల్ సార్ ఉన్నారు కదా. బీజేపీ అనగానే.. తుర్రున జనంలోకి వస్తారు కదా. మరి ఇప్పుడు నిలదీయాలి కదా. మరి మేం మీకోసం జనంలోకి వచ్చాం.. జనాన్ని ఓట్లడిగాం.. ఇప్పుడు ఆ జనం కోసం మీరు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించాలి కదా. అసలు ప్రశించడానికే పుట్టింది కదా జనసేన. మరి జనం కోసం ఏం చేస్తుంది. పైగా బీజేపీ అంటే ప్రభుత్వంలో ఉంది. జనసేన కాదు కదా. దోస్తు పార్టీ అయిన బీజేపీని నిలదీయాలి. అలాగే ప్రభుత్వంలో ఉన్న వైసీపీని కూడా ప్రశ్నించాలి కదా. ప్రశ్నించడానికే మొదలెట్టిన పవన్ పార్టీ ఇప్పుడు ఏం చేస్తుంది. అధికారంలో ఉన్న బీజేపీ లీడర్లు ఎక్కడ నిద్రపోతున్నారు అంటూ.. పొలిటికల్ గా డిస్కషన్ నడుస్తోంది. అసలు ఈ రెండు పార్టీల గురించి డిస్కషన్ నడుస్తుంది అంటే.. కూడా కాస్త విడ్డూరంగానే ఉంటుంది కదా. కానీ.. జనం మర్చిపోరు కదా. యాడపొయ్యిర్రు సామే అంటూ.. తిట్టుకోవడానికి అయినా.. గుర్తు చేసుకుంటారు కదా.

## గిద్దలూరు వైసీపీలో 3 గ్రూపులు

ఒంగోలు, మే 13, (న్యూస్ పల్స్)వైసీపీ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో మూడు గ్రూపులతో సతమతమవుతున్నారు. ఏ వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినా మరో వర్గం కస్సుమంటుంది. దీంతో ఆ ఎమ్మెల్యే అన్ని రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నా రాంబాబు పరిస్థితి ఇది. ఆయన ఏ నిర్ణయం తీసుకోవాలన్నా, ఎవరికి పనులు చేసిపెట్టాలన్నా ఇప్పుడు రాజకీయంగా ఇబ్బందిగా మారింది. ఇందుకు కారణం గిద్దలూరు వైసీపీలో మూడు గ్రూపులు ఉండటమే. అన్నారాంబాబు తొలుత ప్రజారాజ్యం పార్టీ నుంచి 2009 లో విజయం సాధించారు. ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లిపోయారు. అనంతరం టీడీపీలో చేరి 2014లో ఓటమి పాలయ్యారు. అయితే అప్పుడు విజయం సాధించిన ముత్తముల అశోక్ రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ కు లోనై టీడీపీలో చేరిపోయారు. దీంతో టీడీపీలో ఉన్న అన్నా రాంబాబు వైసీపీలో చేరిపోయారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరుపున పోటీ చేసి రాష్ట్రంలో జగన్ తర్వాత 81,035 ఓట్ల అత్యధిక మెజారిటీని సాధించారు.అయితే జిల్లాలో మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధిపత్యం ఎక్కువగా ఉంది. గిద్దలూరు నియోజకవర్గంలో గతంలో పార్టీ వీడిపోయిన ముత్తముల అశోక్ రెడ్డికి చెందిన ముఖ్య అనుచరులు వైసీపీలోకి తిరిగి వచ్చారు. దీనికి కారణం మంత్రి బాలినేని అంటున్నారు. ముత్తముల పార్టీలో చేరాలని అనుకున్నా జగన్ సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ఆయన ఎంట్రీ కుదరలేదు. దీంతో ముత్తముల అశోక్ రెడ్డి వర్గం ఇప్పుడు గిద్దలూరులో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పనుల్లో కూడా తమకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి చేత సిఫార్సు చేయించుకుంటున్నారు.ఇక అన్నా రాంబాబు టీడీపీలో ఉన్న పుడు తనతో కలసి నడిచిన వారు కూడా వైసీపీలో చేరారు. వారిది ప్రత్యేక వర్గం. ఇక తొలి నుంచి అభ్యర్థి ఎవరైనా వైసీపీ కోసం నిలబడిన నేతలున్నారు. వారిదొక వర్గం. ఇప్పుడు అన్నారాంబాబు తనతో పాటు టీడీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. మంత్రి చేత సిఫార్సు చేయించుకుని ముత్తముల వర్గం బాగానే పనులు సంపాదిస్తుంది. ఎటూ కాకుండా పోయింది తొలి నుంచి వైసీపీలో ఉన్నవారేనన్న టాక్ ఉంది. మొత్తం మీద వైసీపీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మూడు గ్రూపులతో సతమతమవుతున్నారు.



# కాంగ్రెస్ నేతల..వీఆర్ఎస్

విజయవాడ, మే 13, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పూర్తిగా కనుమరుగయిందనే చెప్పాలి. ఆ పార్టీకి భవిష్యత్ కూడా కనుచూపు మేరలో కనపడటం లేదు. వైసీపీ ఉన్నంత వరకూ కాంగ్రెస్ కు ఇక అవకాశం లేనట్లే. కనీసం శాసనసభలోనూ ప్రాతినిధ్యం దక్కడం కష్టమే. ఈ పరిస్థితి అర్థమయ్యే అనేక మంది సీనియర్లు పార్టీకి దూరంగా ఉంటున్నారు. దాదాపు తమ రాజకీయ జీవితానికి వారంతట వారే ఫుల్ స్టాప్ పెట్టుకున్నారనే చెప్పాలి.ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నేతలకు కొదవలేదు. 2009 నుంచి 2014 వరకూ ఇటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, అటు కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఈ పదేళ్లలో ఇటు రాష్ట్రంలోనూ, అటు కేంద్రంలోనూ మంత్రి పదవులు అనుభవించిన వారున్నారు. ప్రజలను ప్రభావితం చేయగలిగిన నేతలే, రాష్ట్ర విభజన సమయంలో ఢిల్లీలో వీరే కీలకంగా వ్యవహరించారు. రాష్ట్ర విభజనను అడ్డుకుంటారని ప్రజలు వీరిపైనే ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.కానీ కట్ చేస్తే విభజన తర్వాత జనం వీరందరినీ దూరం పెట్టారు. 2014 ఎన్నికల్లో మాత్రమే పోటీ చేసి ఇక రాజకీయాల నుంచి పక్కకు తప్పుకున్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి దగ్గర నుంచి పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు ఇలా పేర్లు చెప్పుకుంటూ పోతే అనేక మంది నేతలున్నారు. వీరంతా ఇప్పుడు స్వచ్ఛంద రాజకీయ విరమణ చేసినట్లే కన్పిస్తుంది. కాంగ్రెస్ పార్టీకి దూరమయినట్లే.ఏపీలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. కనీసం అభ్యర్థులను కూడా పోటీకి దింపే పరిస్థి?తి కన్పించలేదు. సీనియర్ నేతలున్న నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్ పోటీకి దింపలేకపోయారు. ఇక తిరుపతి ఉప ఎన్నికలో చింతామోహన పార్టీ నుంచి బరిలోకి దిపితే కనీసం ఆయనకు మద్దతిచ్చేందుకు కూడా ముందుకు రాలేకపోయారు. దీంతో సీనియర్ నేతలు ఇప్పటికే పదేళ్లు రాజకీయాలకు దూరమయ్యారు. ఇక వారంతా స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసినట్లేనని చెబుత్నారు.

# బాలయ్య.. దారెటు

అనంతపురం, మే 13, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీలో నందమూరి బాలకృష్ణ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. పార్టీ కష్ట సమయాల్లో బాలకృష్ణ ఉపయోగ పడటం లేదన్న వ్యాఖ్యలు వినపడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అనగానే చంద్రబాబు తర్వాత గుర్తుకొచ్చేది బాలకృష్ణ. సినీ హీరోగా, ఎన్టీఆర్ తనయుడిగా ఆయనకు పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. పార్టీ కార్యక్రమాల్లో బాలకృష్ణ పాల్గొన్నారంటే ఆ ఊపే వేరంటారు. కార్యకర్తల్లోనూ జోష్ నిండుతుంది.అయితే గత రెండు సంవత్సరాలుగా బాలకృష్ణ అంటీ ముట్టనట్లు ఉంటున్నారు. తాను ప్రాతినిధ్యం వహించే హిందూపురం నియోజకవర్గానికే పరిమితమయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు ఎటూ బాలయ్య పెద్దగా పట్టించుకోరు. సినిమాలకే పరిమితమవుతారు. తన



తండ్రి ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ బాలకృష్ణ రాజకీయాల జోలికి వెళ్లలేదు. అయితే ఇప్పుడు చంద్రబాబు ఒక్కరే సతమతమవుతున్నారు.2019 ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ పూర్తిగా కష్టాల్లో పడింది. పార్టీని విడిచిపెట్టే నేతలు కొందరయితే, 90 శాతం మంది నేతలు యాక్టివ్ గా లేరు. దీనికి తోడు వరస ఓటములు పార్టీని మరింత కుంగదీస్తున్నాయి. ఈపరిస్థితుల్లో బాలకృష్ణ ప్రజల్లోకి రావవాలని పార్టీ నేతలు కార్యకర్తలు కోరుతున్నారు. కానీ బాలకృష్ణ కనీసం ఉప ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలోనూ పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది.ఇక ఏపీలో ఉన్న ప్రధాన సమస్యలపై కూడా బాలకృష్ణ స్పందించడం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో అందరూ స్పందించినా బాలకృష్ణ మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. సినిమాలకే పరిమితమయ్యారు. తమ కుటుంబ సభ్యులను వైసీపీ టార్గెట్ చేసినా బాలకృష్ణ పెద్దగా పట్టించుకోలేదు. ఆయనకు పార్టీ పగ్గాలు తీసుకోవాలన్న ఆశ, ఐడియా ఏమీ లేకపోయినా పార్టీకి మాత్రం ప్రయోజనం లేకుండా ఉన్నారన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. బాలకృష్ణ ప్రజల్లోకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతారా? లేదా? అన్న చర్చ పసుపు పార్టీ క్యాడర్ లో జరుగుతోంది.

# 17 నుంచి వేరు సెనగ విత్తనాలు పంపిణీ

అనంతపురం, మే 13, (న్యూస్ పల్స్)వేరుశనగ రైతులకు ఖరీఫ్ వేరుశనగ విత్తనాలను ఈ నెల 17 నుంచి రాయితీపై పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అనంతపురం జిల్లాలో ప్రధాన పంట వేరుశనగ కావడంతో 2.90 లక్షల క్వింటాళ్ల విత్తనాలను కేటాయించారు. కర్నూలు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు 1.60 లక్షల క్వింటాళ్లు వెరసి 4.50 లక్షల క్వింటాళ్ల పంపిణీకి ప్రణాళిక రూపొందించారు. క్వింటాల్ విత్తనాల ధర రూ. 8,680గా నిర్ణయించగా.. అందులో 40 శాతం అంటే రూ. 3,472 రాయితీ ఇస్తున్నారు. రైతులకు క్వింటా విత్తనాలను రూ. 5,208కే అందజేస్తారు. సోమవారం నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు అవసరమైన రైతుల రిజి?స్ట్రేషన్ మొదలు పెట్టారు. ఈ నెల 17 నుంచి వేరుశనగ పంపిణీ చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలోనే వేరుశనగకు మద్దతు ధర ప్రకటించడంతో రైతులకు గిట్టుబాటు అయింది. అనంతపురం జిల్లాలో ఏపీ సీడ్స్ ఎండీ శేఖర్‌బాబు, వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్‌కుమార్ వేర్వేరుగా రెండు మూడు రోజులు పర్యటించి వేరుశనగ సేకరణకు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అనంతపురం జిల్లాలో 2.90 లక్షల క్వింటాళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించి.. రూ. 193 కోట్ల వరకు వెచ్చించి 20వేల మంది రైతుల నుంచి 3 లక్షల క్వింటాళ్లకు పైగా కొనుగోలు చేశారు. చిత్తూరు, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల పరిధిలో కూడా ఇదేవిధంగా సేకరించి విత్తనాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. కరోనా సెకండ్ వేవ్ వ్యాప్తిని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 17నుంచి మూడు విడతలుగా విత్తనాలు పంపిణీ చేసేలా మండలాల వారీగా షెడ్యూల్ ప్రకటించారు.

## అప్పన్న స్వామి నిజరూప దర్శనానికి వేళయింది

సింహాచలం ఆప్పన్న స్వామి నిజరూప దర్శన శుభ ఘడియలు సమేపిస్తున్న వెళ్ల సింహగిరి కొండపై ఆధ్యాత్మిక వాతావరణం నెలకుంది.ఈనెల 14న జరిగే చందనోత్సవానికి విశాఖపట్నం జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రం సిద్ధమైంది. ఈ మేరకు ఉత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు పూర్తి చేశారు.ఈ నెల 14న విశాఖ జిల్లా సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శన చందనోత్సవం కోసం... చందనం అరగదీత కార్యక్రమం పూర్తయింది. నేడు చందనంలో సుగంధ ద్రవ్యాలను మిళితం చేసి ఆ మిశ్రమాన్ని శ్రీవారి భాండాగారంలో భద్రపరిచారు.

# ఏపీ బీజేపీకి మాధవుడు..?

విశాఖపట్టణం, మే 13, (న్యూస్ పల్స్)అదేంటో కొన్ని సార్లు ఏళ్ళూ ఊళ్ళూ గడచినా అదృష్టం మాత్రం అసలు చిక్కదు, మరికొన్ని సార్లు అయితే ఇలా తృటిలో తప్పింది అనుకున్న లక్ మళ్ళీ వెంటనే దక్కి అక్కున చేర్చుకుంటుంది. విశాఖకు చెందిన బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ పీవీఎస్ మాధవ్ విషయంలో లక్కు నక్కను తొక్కి వస్తోందా అన్న చర్చ అయితే ఉంది. దాదాపు ఏడాది క్రితం ఆయనే బీజేపీ ఏపీ ప్రెసిడెంట్ అని అంతా అనుకున్నారు. ఆయన తండ్రి సీనియర్ మోస్ట్ నేత పీవీ చలపతిరావు ఉమ్మడి ఏపీకి తొలి అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆయన వారసుడిగా బీజేపీ జెండా పట్టిన పీవీఎన్ మాధవ్ తండ్రిని మించిన నేతగా బీజేపీలో ఎదిగారు.ఇక బీసీ కార్డు ఆయనకు ఎపుడూ రక్షణ కవచంగా ఉంటోంది. ఉత్తరాంధ్రా జిల్లాలకు చెందిన నేత కావడం కూడా మరో ప్లస్ పాయింట్. ఎందుకంటే విశాఖలోనే కాస్తో కూస్తో బీజేపీకి బలం కూడా ఉంది. దాంతో పాటు ఇక్కడ నుంచే 2017లో జరిగిన ఎన్నికల్లో మాధవ్ పట్టభద్రుల సీటుకు ఎమ్మెల్సీగా నెగ్గారు. మృదు స్వభావిగా సబ్జెక్ట్ మీద పట్టున్న నేతగా కూడా మాధవ్ పేరు చెబుతారు. అన్నింటికీ మించి ఆయనకు అందరి నేతలతో మంచి రిలేషన్స్ ఉన్నాయి. అందుకే మాధవ్ కి తప్పిపోయిన ప్రెసిడెంట్ కిరీటం మళ్ళీ దక్కుతుందని లెక్కలు వేస్తున్నారు.ఇక బీజేపీలో బలమైన కమ్మ సామాజిక వర్గం దన్ను కూడా మాధవ్ కి ఉంది అంటున్నారు. విశాఖకే చెందిన మాజీ ఎంపీ హరిబాబు గతంలో ప్రెసిడెంట్ గా పనిచేశారు. ఇపుడు ఆయన మాధవ్ కి మద్దతు ఇస్తారని అంటున్నారు. అదే విధంగా ప్రస్తుతం రాజ్యాంగ పదవిలో ఉన్న ఒక పెద్దాయన ఆశీస్సులు కూడా మాధవ్ కే ఉన్నాయని చెబుతున్నారు. వీరే కాకుండా జాతీయ కార్యవర్గంలో పలువురు ప్రముఖులు యువకుడు బీసీ అయిన మాధవ్ కి ఒక చాన్స్ ఇచ్చి చూడాలని సూచిస్తున్నారుట.ఇక బీజేపీలో ప్రస్తుత ప్రెసిడెంట్ సోము వీర్రాజును తప్పిస్తారు అన్న వార్తలు అయితే పెద్ద ఎత్తున వస్తున్నాయి. సోము వీర్రాజు నిబద్ధత కలిగిన కార్యకర్తే తప్ప మంచి నాయకుడు త్రం కాలేకపోయారు అన్న విమర్శ అయితే పార్టీలోనే ఉంది. ఇక సోము వీర్రాజు ని తప్పించాలన్నదే బీజేపీలో బలమైన మరో వర్గం పట్టుదల. వారికి కుదిరిగే తమ వర్గం నుంచే కొత్త ప్రెసిడెంట్ కావాలని ఉంది. అది కనుక జరగకపోతే బీసీ కార్డుతో మాధవ్ వైపే అంతా మొగ్గు చూపుతారు అంటున్నారు. ఇక బీజేపీతో పొత్తుకు అరాటపడుతున్న చంద్రబాబుకు కూడా మాధవ్ అయితే అభ్యంతరం లేదు అన్న ప్రచారం కూడా ఉంది.

# కోవిడ్ బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక బస్సుల్లో ఆక్సిజన్ సదుపాయాల కల్పన**

**రెండు బస్సుల్లో 40 మందికి వైద్య సేవలు అందుబాటులోకి**

**జగనన్న ప్రాణ వాయువు రథ చక్రాలు ప్రారంభ కార్యక్రమంలో ఎంపి భరత్ రామ్ వెల్లడి**

రాజమహేంద్రవరం కోవిడ్ బాధితుల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసినట్లు రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజక వర్గ సభ్యులు, వైసీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ బాధితుల సంఖ్య నానాటికీ పెరుగుతుండటంతో బెడ్స్ సరిపోని పరిస్థితి నెలకొందన్నారు. దీనికి తోడు ఆక్సిజన్ సరఫరాలో జరుగుతున్న అంతరాయాన్ని అధిగమించి కోవిడ్ బాధితుల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో 'జగనన్న ప్రాణ వాయువు రథ చక్రాలు ' పేరుతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసినట్లు ఎంపి భరత్ రామ్ తెలిపారు. ఇందుకు సంబంధించి జగనన్న ప్రాణవాయువు రథచక్రాలు అనే ఆక్సిజన్ ఆన్ వీల్స్ ఏసీ బస్సులను వైద్య అధికారుల సమక్షంలో గురువారం ఎంపీ, వైఎస్ఆర్సిపి పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో కోవిడ్ నియంత్రణకు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కోవిడ్ బాధితులను అన్ని విధాలా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆసుపత్రుల్లో బెడ్స్ లభ్యం కాని ఈ పరిస్థితుల్లో వారికి అత్యవసర వైద్యం, ఆక్సిజన్ అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాణ వాయువు రథ చక్రాలకు రూపకల్పన చేసినట్లు వివరించారు. ప్రస్తుతానికి రెండు ఆర్టీసీ బస్సుల్లో 40 మంది బాధితులకు వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ బస్సులను ఆసుపత్రి ప్రాంగణంలోనే కోవిడ్ బాధితులకు అందుబాటులో ఉంచనున్నట్టు చెప్పారు. బస్సులో అత్యవసర వైద్యం అందించే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి జగనన్న దృష్టికి తీసుకువెల్లినట్టు తెలిపారు. మాధ్యమాల్లో వచ్చిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అనేక మంది ప్రైవేటు బస్సు యజమానులు స్పందించి తమ బస్సులను ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రాజమహేంద్రవరం నగరంలో తాము ప్రారంభించిన ఈ కార్యక్రమం విజయవంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని బస్సులను అందుబాటులోనికి తెచ్చేందుకు ప్రభుత్వపరంగా కృషి చేస్తానని ఎంపి భరత్ రామ్ తెలిపారు. ఆక్సిజన్ కొరతను నివారించేందుకు రాజమండ్రి ఏపీ పేపర్ మిల్స్లో ఆక్సిజన్ ప్రొడక్షన్ ప్లాంట్ మరమ్మతు పనులు వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. ఒకటీ రెండు రోజుల్లోనే ఆక్సిజన్ అందుబాటులోనికి రానుందన్నారు. అక్కడ ఉత్పత్తి ప్రారంభమైతే దాదాపు నాలుగు వేల సిలెండర్లలో ఆక్సిజన్ను నింపేందుకు అవకాశం ఏర్పడుతుందని ఎంపి తెలిపారు.

# బోగస్ ఆన్ లైన్ ప్రక్రియలో దళితులకు అన్యాయం

కడప కోడూరు లో దళితుల భూములను బోగస్ ఆన్లైన్ చేసారు. వాటికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బోగస్ డాక్యుమెంట్లు ఆన్లైన్లో తొలగించాలని సిపిఎం నేతలు డిమాండ్ చేసారు. కడప జిల్లా రైల్వేకోడూరు మండలంలోని ఉప్పరపల్లె పంచాయతీ మార వారి పల్లి లో గత పన్నెండు సంవత్సరాల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి, 15 కుటుంబాల దళితులు సాగు చేసుకుంటున్నారని. ఈ భూములను కోడూరు రెవెన్యూ అధికారులు మామూలు తీసుకొని బోగస్ ఆన్ లైన్ లు చేశారని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ .చంద్రశేఖర్, తాసిల్దార్ కార్యాలయం వద్ద బాధితులతో కలిసి ఆరోపించారు. ఇతర ప్రాంతాల వాళ్ళు వారి పేరుతో, ఉన్న బోగస్ పట్టాలు రాజంపేట సివిల్ కోర్టులో రద్దు చేయడం జరిగిందన్నారు. 2751 సర్వే నెంబర్లో గంపల దేశీయ 1.87 సెంట్లు ,నగర పార్టీ, నారాయణమ్మ 87 సెంట్లు గంపల మన్నెమ్మ 66 సెంట్లు నగిరి పాటి మన్నెమ్మ 95 సెంట్లు అందరివి కలిపి డ్రిప్ ఉద్యోగి ఓబీలి ఉదయ భాస్కర్ భార్య దివ్యభారతి పేరుతో ఐదు ఎకరాలు ఆన్లైన్ చేశారు. ఈ భూమి పైన ఎటువంటి సంబంధం లేదని, కనీసం పాసుబుక్కులు కూడా లేవన్నారు.బోగస్ రికార్డు సృష్టించి రెవెన్యూ అధికారులు మామూలు తీసుకొని ఆన్లైన్ చేశారని ఆరోపించారు. బోగస్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సృష్టించారు. సోమవారం బాధితులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా, వి ఆర్ ఓ, ఆర్ ఐ తప్పుడు నివేదిక ఇచ్చారని, దానిపైన ఆన్లైన్ చేశానని, పొరపాటు జరిగిందని, తొలగిస్తామని, హామీ ఇచ్చారు, కానీ నేటి వరకు తొలగించలేదు. దీనితో నేడు తిరిగి తాసిల్దార్ కలవగా, డిస్ప్యూట్ అని పెట్టాను అని చెప్పారు. ఇలా పెడితే మాకు అసైన్మెంట్ లో మాకు రాదు, తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. 21 రోజులకు తొలగిపోతుందని చెప్పడం జరిగినది. దీనితో అసంతృప్తి చెందిన బాధితులు పోలీస్ స్టేషన్లో సిఐ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. తప్పు చేసిన బాధ్యులైన ,

విఆర్వో ఆర్ ఐ, రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేసి విచారణ జరపాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సాగుచేస్తున్న దళితుల భూములను ఆన్లైన్ చేయమంటే అసైన్మెంట్ లో పెట్టి ఇస్తామని మోసం చేస్తున్నారని, కానీ ఏమీ లేని సాగులో ఉన్న భూముల్ని మధ్య దళారులకు ఎన్ని లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని ఆన్లైన్ చేస్తున్నారని ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం కన్నా, వైసీపీలో ప్రభుత్వంలో భూకబ్జాలు పెరుగుతున్నాయని, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, పేదవాడికి ప్రభుత్వ భూమి, దక్కకుండా, మామూలు తీసుకొని, కబ్జాదారులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల నుంచి ఒక అసైన్మెంట్ కూడా పెట్టలేదన్నారు. ఈరెండు సంవత్సరాల లో జరిగిన బోగస్ ఆన్లైన్ లపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# చంద్రగిరి లో కరోనా సేవలకు వేలాయే..

**వైద్య సిబ్బంది, ఇతర సౌకర్యాల కల్పన పూర్తి**

**కోవిడ్ కేర్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలన**

**అధికారులతో సమీక్షించన ఎమ్మెల్యే చెవిరెడ్డి**

తిరుపతి,కరోనా సేవలు చంద్రగిరి నియోజకవర్గంలో అందుబాటులోకి వచ్చే సమయం ఆసన్నమైంది. అందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేస్తున్నారు. బుధవారం చంద్రగిరి సమీపంలోని తొండవాడ కోవిడ్ కేర్ సెంటర్ ను, చంద్రగిరి, నారావారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ను ఎమ్మెల్యే చెవిరెడ్డి పరిశీలించారు. ఎమ్మెలే వెంట నోడల్ అధికారి, తిరుపతి ఆర్డీఓ కనకనరసారెడ్డి ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డి అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే 33 మంది డాక్టర్లు, 40 మంది నర్సుల నియామకం జరిగిందని ఆర్డీఓ.. ఎమ్మెల్యేకు తెలియజేశారు. కరోనా బాధితులకు పూర్తి స్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కరోనా సేవలు ప్రారంభం అయిన తరువాత ఎటువంటి ఆటంకాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అలాగే కరోనా తో హోం ఐసులేషన్ లో ఉన్న బాధితులకు వైద్య సలహాలు, సూచనలు ఇచ్చేందుకు టెలీ కాన్ఫరెన్స్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వారికి హోం ఐసులేషన్ కిట్లు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.. కోవిడ్ కేంద్రాలలో కరోనా పేషెంట్లకు అవసరమైన మందులు సిద్దం చేసుకోవాలని తెలిపారు. ఇక్కడ పనిచేసే వైద్య సిబ్బంది, అధికారుల పట్ల కరోనా బాధితులకు నమ్మకం కలిగించేలా పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఎంపిడిఓ రాధమ్మ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మానుష్యంగా అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం రాష్ట్రవ్యాప్తంగా లాక్ డౌన్ విధించడంతో భద్రాచలం కొత్తగూడెం జిల్లా అశ్వారవుపేట నిర్మానుష్యంగా మారింది. అడపతడపా వచ్చే వాహనాలు, పోలీసుల సంచారం తప్ప రోడ్లపై ఎవరూ రావడంలేదు. అశ్వారావుపేట నియోజకవర్గలోని అశ్వారావుపేట, దమ్మపేట,ములకలపల్లి, చంద్రుగొండ,అన్నపురెడ్డిపల్లి మండలాలలోనీ వ్యాపారస్తులు అందరూ లాక్ డౌన్ ముందునుంచే వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులు ఉదయం 6 గంటలనుండి 2 గంటల వరకు ఉండేలాగా ఒకవేళ రెండు గంటల తర్వాత ఏవైనా షాపులు ఉంటే జరిమానా విధించే విధంగా తీర్మానాలు చేసుకునీ లాక్డౌన్ అమలు చేశారు. దీనితో ఉదయం 10 గంటల నుండి ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు డ్యూటీ చేస్తు సంపూర్ణ లాక్డౌన్ అమలు చేస్తున్నారు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన లాక్ టోన్ కు కూడా వ్యాపారస్తులు చిరువ్యాపారులు కూడా స్వచ్ఛందంగా సహకరిస్తామని ప్రకటించారు దీనితో 10 గంటల తర్వాత అన్ని దుకాణాలు బంద్ సేసి సంపూర్ణ లాక్డౌన్ కు సహకరించారు దీనితో అశ్వారావుపేట నియోజకవర్గం మొత్తం నిర్మానుష్యంగా మారింది.

# జీవితాలతో చెలగాటం అడుతున్నారు

విశాఖపట్నంరాష్ట్రంలో పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని బాధ్యతగా వ్యవహరించా ల్సిన నాయకులే ప్రజలను జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మాజీ మంత్రి అయ్యన్న అన్నారు.విశాఖ లో మాట్లాడుతూ నిజాలు చెప్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పబ్బం గడుపు తున్నారని , ప్రజలకు వైద్య సేవలు అందించడంలో మాత్రం విఫలమ య్యారని ఆయన దుయ్యబ ట్టారు.నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో అత్యవసర చికిత్స కోసం విశాఖ తరలించి వాహనాలు పదివేల రూపాయలు తీసుకుంటున్నారని. అలాగే మృతదేహాల తరలింపు అంబులెన్స్ సిబ్బంది ప్యాకేజీ మాట్లాడుకొని బలిఘట్టం కు చెందిన వైశ్య కుటుంబానికి వ్యక్తి వద్ద 50 వేల రూపాయలు తీసుకున్నారని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందు ఉండాలని కోరారు.

# విశాఖలో అమానుషం

**నడిరోడ్డుమీద ప్రసవం**

విశాఖపట్నంవిశాఖలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యం ఓ నిండు గర్భిణికి ఇక్కట్లు తెచ్చిపెట్టింది. కరోనా పేరుతో నిండు గర్భిణీ అని కూడా చూడకుండా వేచి చూసేలా చేసిన కాఠిన్యం ఆమెను నడిరోడ్డుమీదే ప్రసవించేలా చేసింది. అడవి వరం ఆరోగ్య కేంద్రానికి ప్రసవం నిమిత్తం ఓ నిండు గర్భిణీ వచ్చింది. అయితే కరోనా టెస్ట్ కోసం అంటూ ఆమెను ఆస్పత్రి బయటై ఉంచేశారు. నొప్పులు ఎక్కువవుతున్నాయని చెప్పినా టెస్టుల తరువాతే అంటూ పట్టించుకోలేదు. దీంతో ఆ గర్భిణీ ఆస్పత్రి బయటే ప్రసవించింది. నడిరోడ్డు మీదే బిడ్డకు జన్మనిచ్చింది. కూర్చున్న చోటే.. కూర్చునే బిడ్డను కన్నది. దీంతో చుట్టుపక్కల ఉన్నవారు ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం మీద తీవ్రంగా మండిపడ్డారు. గర్భిణీకి కాన్పు సమయంలో ఏమైనా అయితే ఎవరిది బాధ్యత అని విమర్శించారు.

# వాహనాలు సీజ్

ఏలూరు కర్ఫ్యూ నిబంధనలు అతిక్రమించి సహేతుక కారణం లేకుండా రోడ్ల పై సంచరిస్తున్న వాహనదారులనూ ఏలూరు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ సెంటర్ వద్ద 40 మందిని అదుపులోకి తీసుకొని 40 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తూ కోవిడ్ నిబంధనలు ఉల్లంఘన కు గాను కేసు నమోదు చేయడమైనది. ఈ తనిఖీ లో ఏలూరు రూరల్ సిఐ అనసూరి శ్రీనివాసరావు, ఎస్. ఐ చావా సురేష్, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రొద్దుటూరు లో కర్ఫ్యూ అమలును పరిశీలించిన జిల్లా ఎస్పీ

కడప అత్యవసరమైతేనే బయటకు రావాలి.. అనవసరంగా రోడ్లపై తిరగవద్దని ప్రజలకు సూచన..ప్రొద్దుటూరు పట్టణంలో జిల్లా ఎస్.పి శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ పర్యటించి కర్ఫ్యూ ఆంక్షలు అమలు పరిస్థితిని పరిశీలించారు.ప్రొద్దుటూరు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కర్ఫ్యూ పరిస్థితులను వీక్షించారు. అన్ని రకాల వ్యాపార దుకాణాలు/ సంస్థలు, కార్యాలయాలు, హోటళ్లు, రెస్టారెంట్లు ఉదయం 6 గంటల వరకు తెరవకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. అత్యవసర సర్వీసులు, ఆసుపత్రులు, ఫార్మసీలను మినహాయించాలన్నారు. కర్ఫ్యూ ఆంక్షలు పక్కాగా కొనసాగాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్.పి గారి వెంట ప్రొద్దుటూరు డి.ఎస్.పి ప్రసాద రావు, సి.ఐలు నాగరాజు, నరసింహా రెడ్డి, కృష్ణయ్య ఉన్నారు.

# వైసీపీలో ఆపరేషన్ తాడిపత్రి

అనంతపురం, మే 13, (న్యూస్ పల్స్)జేసీ ప్రభాకర్ రెడ్డి 2014లో ఎమ్మెల్యే. కానీ ఇప్పుడు మాత్రం ఆయన ఒక మున్సిపాలిటీకి ఛైర్మన్. అయినా జేసీ ప్రభాకర్ రెడ్డికి గీర ఏ మాత్రం తగ్గలేదు. తనను ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమాలో ఉన్నారు. అంతటితో ఆగకుండా డబ్బులు తీసుకుని ఓట్లేసిన వారికి పనులు చేయనని చెప్పడం ఆయన టెంపరితనానికి నిదర్శనం. ఇంతకీ జేసీ ప్రభాకర్ రెడ్డి భయపడటం వల్లనే ఇలాంటి కామెంట్స్ చేశారా? అంటే అవుననే అనిపిస్తుంది.తాడిపత్రి మున్సిపాలిటీలో టీడీపీకి పెద్దగా బలం లేదు. ఎన్నికల వేళ జేసీ ప్రభాకర్ రెడ్డి తన వార్డు సభ్యులను క్యాంప్ కు తరలించి కాపాడుకోగలిగారు. అయితే ఎంత కాలం వారిని కాపాడుకో గలరన్నది ప్రశ్న. వైసీపీ సభ్యులే తమ వైపు వస్తారని జేసీ ప్రభాకర్ రెడ్డి ధీమాగా చేసిన ప్రకటనలో కూడా వాస్తవం లేదు. ఎందుకంటే మరో ముగ్గురు సభ్యులు వైసీపీలో చేరితే మున్సిపల్ ఛైర్మన్ పదవి వైసీపీకి దక్కుతుంది. ఈ పరిస్థితుల్లో వైసీపీ కౌన్సిలర్లు ఆ సాహసం చేయరు.అయితే తన పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్లకు గేలం వేస్తున్నారని మాత్రం జేసీ ప్రభాకర్ రెడ్డి పసిగట్టినట్లే కన్పిస్తుంది. అన్ని వేళలా అందరినీ రక్షించుకోవడం కష్టమైన పనే. అలాగని వారి గొంతెమ్మ కోర్కెలను కూడా తీర్చడం జేసీ ప్రభాకర్ రెడ్డికి సాధ్యం కాని పని. ఇప్పుడిప్పుడే టీడీపీలో కూడా లుకలుకలు ప్రారంభమయ్యాయంటున్నారు. నిధులు పెద్దగా లేకపోవడం, జేసీ ప్రభాకర్ రెడ్డి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం కొందరికి నచ్చడం లేదు.వైసీపీ కూడా వేచి చూసే ధోరణి అవలంబిస్తుంది. ఆపరేషన్ స్టార్ట్ చేస్తే సక్సెస్ అవ్వాలి తప్పించి ఫెయిల్ కాకూడదని, ఫెయిల్ అయితే మరోసారి పార్టీ నాయకత్వం నుంచి తిట్లు తినాల్సి వస్తుందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఇది తెలిసే జేసీ ప్రభాకర్ రెడ్డి తన పదవికి నాలుగేళ్ల పాటు ఢోకా లేదని చెప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఆయన అనుకుంటున్నట్లు పదవిని కాపాడుకోవడం అంత సులువు కాదు. ఆయన తగ్గి ఉంటేనే కొంత ఫలితం ఉంటుందంటున్నారు.

# ప్రియుడితో కలిసి తల్లినే హతమార్చిన కూతురు

విజయనగరం విజయనగరం భోగాపురం మండలం సవరవల్లిలో దారుణం జరిగింది. ప్రియుడు కోసం కన్న తల్లిని కుమార్తె హత్య చేసింది. ఇంట్లో నిద్రిస్తున్న తల్లి లక్ష్మిని ప్రియుడుతో కలసి హత్య చేసింది. దింతో అపస్మారక స్థితిలో ఆమెను భర్త విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ లక్ష్మి మృతి చెందింది. ముందుగా అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసిన భోగాపురం పోలీసులు ఆసుపత్రిలో వైద్యులు పలు అనుమానాలు వ్యక్తం చేయటంతో లోతుగా దర్యాప్తు చేశారు.పోలీసుల విచారణలో వాస్తవాలు వెలుగు చూశాయి. ప్రధాన నిందితురాలు రూపశ్రీ, ఆమె ప్రియుడు వరణ్ సాయి ను అరెస్టు చేసినట్లు విజయనగరం డీఎస్పీ అనిల్ కుమార్ తెలిపారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న నా భర్తను ఆదుకోవాలి

## బాధితుని భార్య వేడుకోలు

నెల్లూరు కరోనా బారిన పడి ప్రాణ ప్రాయంతో కొట్టుమిట్టాడుతున్న తన భర్తకు ఆయుష్షు పోసి ప్రాణ దాతలు కండి అనీ ఓ ఉపాధ్యాయులు భార్య రాణి చేతులెత్తి వేడుకుంటున్న సంఘటన చూపర్లకు కంటతడి పెట్టిస్తోంది.బైనా విజయమోహన్ నెల్లూరు జిల్లా కోట ఎస్సి గురుకులంలో పేరున్న మాథ్స్ ఉపాధ్యాయుడు విధి అతని జీవితంతో ఆడుకుంది.కరోనా రూపంలో కాటేసింది. ఎంతోమందిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన ఆ గొంతు ముగబోతుంది. గత 2 నెలలుగా వెంటిలేటర్ కి పరిమితమై ప్రాణాలతో పోరాడుతున్నాడు.ఇప్పటికే భార్య, బంధువులు, స్నేహితులు కలసి 35 లక్షలు ఖర్చు చేశారు. ఇక అన్ని అవకాశాలుముసుకుపోవడంతో దాయర్థులైన దాతల కోసం ఎదురు చూస్తున్నారు. దయగల వారు పెద్దమనస్సు చేసుకొని సహాయం చేస్తారని కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు విజయ్ మోహన్ భార్య రాణి.బుధవారం చెన్నై ఎం జి ఎం హాస్పటల్ నుండి కె.రాణి చర వాణి ద్వారా మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని గూడూరు నియోజకవర్గ పరిధిలోని కోట మండలం,కోట గ్రామంలో ఉన్న ఏపీ బాలయోగి( ఎస్సి గురుకులం)లో బి. విజయ్ మోహన్ పి జి టి( మేథ్స్) ఉపాధ్యాయులు గా పనిస్తున్నారు అనీ, ఏప్రిల్ లో జరిగిన ఎన్నికల్లో భాగంగా తన భర్త ఎన్నికల ట్రైనింగ్ వెళ్లగా అక్కడ కరోనా బారిన పడ్డారు అని ఆమె చెప్పారు.తన భర్త కు జ్వరం వస్తే కోటలోని ఓ ప్రేవేట్ హాస్పటల్ లో డెంగు, మలేరియా,టైపాడ్ టెస్టులు చేసిన ఉపయోగం లేకపోవడంతో డాక్టర్ సలహా మేరకు నెల్లూరు లోని అపోల హాస్పిటల్ లో కోవిడ్ టెస్ట్ చేయించగా, కరోనా పాజిటివ్ అని రిపోర్ట్ రావడంతో ,వెంటనే నెల్లూరు ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది అని ఆమె తెలిపారు.అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో హుటాహుటిన నెల్లూరు నుండి అంబులెన్స్ ద్వారా చెన్నైలోని ఎం జి ఎం ప్రేవేట్ హాస్పటల్ లో చేర్పించడం తో వెంటనే అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి వెంటనే ఐ సి యూ లో పెట్టారు .అనీ ప్రతీ రోజు 85 నుండి 95 వేల రూపాయలు వరకు వైద్య ఖర్చులు అవుతున్నాయి అని ఆమె అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న నగలు,అప్పులు చేసి 25 లక్ష రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేశాం అని,తన భర్త పనిచేస్తున్న ఎస్సి గురుకులం లో పనిచేస్తున్న ఉపాద్యాయులు, సిబ్బంది 4 లక్షల రూపాయలు సాయం చేశారు అని ఆమె చెప్పారు.,ఇప్పటి వరకు షోషల్ వెల్ఫ ర్ శాఖ నుండి కానీ,ప్రభుత్వం నుంచి కానీ ఎటువంటి సాయం అందలేదు అని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.ఇలాంటి పరిస్థితుల్లో తన భర్తకు దాతలు ముందుకు ఆయుష్షు పోసి ప్రాణ దాతలు కండి అని ఆమె చేతులు ఎత్తి వేడుకుంటుంది.దాతలు సాయం చేస్తే తన భర్త ప్రాణాలు, నా పిల్లలు భవిష్యత్ నిలబడుతుంది అని ఆమె కన్నీటిపర్వం తో వేడుకున్నారు,సాయం చేయవలసిన దాతలు× స్టేట్ బ్యాంక్ అకౌంట్ నెంబర్3083 7406621 ,ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ నెంబర్:ూఃఎఔ0002811 కె. రాణి సెల్ 99 63337745 ×సాయం చేయాలి అని కోరారు.


# విశాఖ ఆస్పత్రుల్లో విజిలెన్స్ తనిఖీలు

విశాఖపట్నం రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజుల్లో మొత్తం 15 ఆస్పత్రులను తనిఖీ చేసి 9 ఆస్పత్రులు అవకతవకలకు పాల్పడట్లు నిర్ధారించి సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ కేవీ. రాజేంద్రనాథ్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కోవిడ్ చికిత్సలో అవకతవకలకు పాల్పడుతున్న ఆస్పత్రులపై ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు మంగళవారం(11.5.21), బుధవారాల్లో(12.5.21) కూడా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తంగా ఇప్పటివరకు మొత్తం 37 ఆస్పత్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ధేశించిన రేట్ల కంటే అధిక మొత్తం వసూలు చేయడం, రెమిడిసివిర్ ఇంజక్షన్లు దుర్వినియోగం చేయడం, బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు అమ్మడం, ప్రభుత్వం అనుమతి లేకుండా కరోనా చికిత్స నిర్వహించడం, ఆరోగ్యశ్రీ పథకానికి అర్హులైన రోగులకు కరోనా చికిత్సను తిరస్కరిస్తున్నట్లు తమ తనిఖీల్లో గుర్తించడం జరిగిందన్నారు. ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదనపు ఎస్పి జి.స్వరూపరాణి నేతృత్వంలో బుధవారం విశాఖ, గోపాలపట్టణం ఎస్.ఆర్ హాస్పిటల్ నందు ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేయడం మరియు రెమిడిసివిర్ ఇంజక్షన్లను దుర్వినియోగం చేయడం గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420తో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ లోని సెక్షన్లు 51(బి), 53 క్రింద కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.అలాగే విశాఖపట్టణం జిల్లా అనిల్ నీరుకొండ(ఎన్ఆర్ఐ భీమిలి) హాస్పిటల్ నందు ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేయడం గుర్తించి ఐపీసీ సెక్షన్ 420 క్రింద కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. విశాఖపట్టణంలోని రమ్య హాస్పిటల్ లో అనుమతి లేకుండా కోవిడ్ చికిత్సలు నిర్వహిస్తున్నందుకు మరియు రెమిడిసివిర్ ఇంజక్షన్లను బ్లాక్ మార్కెట్ చేస్తున్నట్లు గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420తో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ లోని సెక్షన్లు 51(బి) క్రింద కేసులు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

### కోవిడ్ బాధితుల కోసం రాష్ట్రంలో 22 జర్మన్ షెడ్ల నిర్మాణం

తిరుమల మే 13 కోవిడ్ 19 బాధితుల చికిత్స కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 22 జర్మన్ షెడ్లు నిర్మించడానికి టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం రూ 3. 52 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసిన ఈఓ జవహర్ రెడ్డి. కోవిడ్ 19 బాధితుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో బెడ్ల అందుబాటు ఇబ్బందిగా మారిన విషయం తెలిసిందే. ఈ ఇబ్బందులు కొంత మేరకైనా తగ్గించడానికి ఇటీవల తిరుపతి శ్రీ పద్మావతి కోవిడ్ ఆసుపత్రి వద్ద జర్మన్ షెడ్ నిర్మించి అందులో ఆక్సిజన్ బెడ్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విధానం చాలా ఉపయోగకరంగా ఉండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ షెడ్లు నిర్మించాలని టీటీడీకి విన్నపాలు వచ్చాయి. ఈవో డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి ఆదేశం మేరకు శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయో నిధి నుంచి రూ.3. 52 కోట్లు మంజూరు చేశారు. ఇందులో భాగంగా విశాఖపట్నం జిల్లాలో 4, ప్రకాశం 2, అనంతపురం 3, కృష్ణ 3, కర్నూలు 2, గుంటూరు 3, కాకినాడ 3 తో పాటు ఇతర ప్రాంతాల్లో మరో 2 షెడ్లునిర్మించనున్నారు.

# కరోనా నుండి కోలుకున్న వ్యక్తులు ఎప్పుడు టీకాలు వేయించుకోవాలి? టీకా గురించి వాస్తవాలు!



కరోనా యొక్క రెండో దశ ప్రతిరోజూ వినాశనం చేస్తోంది. ప్రతి రోజు కరోనా బాధితుల సంఖ్య మరియు మరణాల సంఖ్య కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంటోంది. ఈ నేపథ్యంలో రోనావైరస్ వ్యాక్సిన్ వైరస్తో పోరాడుతుంది మరియు ఇది ప్రమాదకరంగా మారకుండా నిరోధిస్తుంది. కరోనా వ్యాక్సిన్ వ్యాధితో పోరాడటానికి ఉత్తమమైన మార్గం అయినప్పటికీ, కరోనా నుండి ఇప్పటికే నయం అయిన వారికి టీకాలు వేయడంలో కొన్ని గందరగోళాలు ఉన్నాయి. కరోనావైరస్ ఉన్నవారికి వెంటనే టీకాలు వేయవచ్చా? లేదా మీరు కొంత రోజుల వదిలివేయాలనుకుంటున్నారా? ఎన్ని రోజులు మిగిలి ఉండాలో లెక్కలేనన్ని ప్రశ్నలు తలెత్తాయి. సమాధానాలను ఈ పోస్ట్‌లో చూడవచ్చు. స్వస్థత పొందిన ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలి స్వస్థత పొందిన ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలి ప్రస్తుత అంచనాల ప్రకారం, అన్ని ప్రభుత్వ-ఆమోదించిన కరోనా వైరస్ వ్యాక్సిన్లు లక్షణాలు, తీవ్రత, మరణాలు మరియు 80% పైగా కోలుకోవడంలో నమ్మశక్యం కాని తగ్గింపును వాగ్దానం చేస్తాయి. మళ్ళీ ఊాఎఆ వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, టీకా చేయడం వల్ల ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించవచ్చు. కాబట్టి, మీరు ఊాఎఆ నుండి కోలుకొని రోగనిరోధక శక్తిని కలిగి ఉన్నప్పటికీ, టీకాలు వేయడం మీ భద్రతను పెంచుతుంది, కాబట్టి దీనిని విస్మరించకూడదు. కరోనా వైరస్ నుండి మన రోగనిరోధక శక్తి ఎంతకాలం మనలను రక్షిస్తుందో మాకు తెలియదు కాబట్టి, టీకా మరింత స్థిరమైన, దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని అందించడానికి సహాయపడుతుంది. మోతాదు వ్యవధి ముఖ్యం మోతాదు వ్యవధి ముఖ్యం టీకాలు వేయడానికి అర్హత ఉన్న సామాన్య ప్రజలకు, అందుబాటులో ఉన్నప్పుడు టీకాలు వేయించాలి. అయినప్పటికీ, రికవరీ వ్యవధిలో సానుకూల ఫలితాలను కలిగి ఉన్నవారికి మరియు వైరస్ నుండి ప్రతికూల ఫలితాలను కలిగి ఉన్నవారికి, కొన్ని వారాల పాటు టీకాలు వేయకపోవడమే మంచిది, ఎందుకంటే కరోనా వైరస్‌తో గత సంక్రమణ ఒక వ్యక్తికి ఒక నిర్దిష్ట కాలానికి సహజ రోగనిరోధక శక్తిని ఇస్తుంది సమయం. మీ శరీరంలోని ప్రతిరోధకాల మొత్తం టీకాలు వేయడానికి ఉత్తమ సమయాన్ని నిర్ణయించడంలో మీకు సహాయపడుతుంది. టీకాలు వేయడం ఎప్పుడు? టీకాలు వేయడం ఎప్పుడు? సగటున, అధ్యయనాలు మరియు సూచన ఆధారాలు ఊాఎఆ-19 ఉన్న వ్యక్తి 90-180 రోజుల నుండి ఎక్కడైనా ఉండే సహజ రోగనిరోధక శక్తిని పొందుతాయని చూపిస్తుంది. ముందే చెప్పినట్లుగా, సంక్రమణ యొక్క తీవ్రత, దీర్ఘకాలిక అనారోగ్యం మరియు సంక్రమణ చరిత్రను బట్టి ప్రతి వ్యక్తి యొక్క సహజ రోగనిరోధక శక్తి మారవచ్చు. అందువల్ల, ఊాఎఆ రోగులకు వ్యాక్సిన్ లభ్యతను చురుకుగా ప్రోత్సహిస్తున్నప్పుడు, సంక్రమణ తర్వాత 2-8 వారాల టీకాలు వేయడం మంచిది. (అనగా, రికవరీ / ఐసోలేషన్ వ్యవధి ముగిసిన తర్వాత). నేను వెంటనే టీకాలు వేయించుకుంటే ఏమి జరుగుతుంది? నేను వెంటనే టీకాలు వేయించుకుంటే ఏమి జరుగుతుంది? ఇన్ఫెక్షన్ వచ్చిన వెంటనే టీకాలు వేయడం విరుద్ధంగా ఉన్నట్లు ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు కనుగొనబడలేదు. అయినప్పటికీ, వైరస్కు వ్యతిరేకంగా సహజ రోగనిరోధక శక్తి బలంగా ఉన్నప్పుడు, టీకా ద్వారా పొందిన రోగనిరోధక శక్తి పెద్దగా సహాయపడదు. కాబట్టి సహజ రోగనిరోధక శక్తి క్షీణించడం ప్రారంభించినప్పుడు టీకాలు వేయడం మంచిది. ఈ ట్రిక్ నేర్చుకున్న తర్వాత రోజుకు రూ .1,00,000 సంపాదించగలరు ... ు డీల్ ఆఫ్ ది డే, రాడో వాచీల పై 90% వరకు తగ్గింపు, ఊాఆ అందుబాటులో ఉంది చిజీబిఇఫ్ట్రవబ అతను ఒక నెలకి రూ. 1,800,000 ఎలా సంపాదిస్తాడో చూడండి! లక్షణాలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ టీకాలు వేయడం సాధ్యమేనా? వైరస్ యొక్క పెరుగుతున్న స్వభావం కారణంగా, చాలా మంది ప్రజలు ప్రభుత్వ వ్యాధితో బాధపడుతున్నారు, కాని తప్పుడు ఫలితాలను పొందుతారు.

### కెప్టెన్సీ నుంచి తొలగించినా వార్నర్ మాత్రం..

సిడ్నీ: క్లిష్ట పరిస్థితుల్లోనూ డేవిడ్ వార్నర్ ఏమాత్రం సహనం కోల్పోకుండా ఎంతో హుందాగా వ్యవహరించాడని సన్‌రైజర్స్ హైదరాబాద్ కోచ్ బ్రాడ్ హాడిన్ అన్నాడు. తనపై వేటు పడినా జట్టు ప్రయోజనాల గురించే ఆలోచించాడని పేర్కొన్నాడు. కాగా ఐపీఎల్-2021 సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ వరుస పరాజయాల నేపథ్యంలో వార్నర్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో కేన్ విలియమ్సన్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించిన యాజమాన్యం... ఈ సీజన్‌లో హైదరాబాద్ చివరగా ఆడిన మ్యాచ్‌లో తుదిజట్టులో కూడా అతడికి స్థానం కల్పించలేదు. దీంతో, బెంచ్‌కే పరిమితమైన వార్నర్.. 12వ ఆటగాడిగా డ్రింక్స్ మోయడానికే పరిమితమయ్యాడు. ఎస్ఆర్‌హెచ్ అభిమానులకు ఈ విషయం అస్సలు మింగుడుపడలేదు. జట్టుకు తొలి ఐపీఎల్ కప్ సాధించి పెట్టిన కెప్టెన్‌కు ఇంతటి అవమానమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వార్నర్ మాత్రం ఈ విషయంపై ఒక్కసారి కూడా కామెంట్ చేయలేదు. అంతేకాదు డగౌట్‌లో కూర్చుని జట్టును ఉత్సాహపరుస్తూ తన అవసరం ఉన్నప్పుడల్లా సలహాలు, సూచనలు ఇచ్చాడు. ఈ నేపథ్యంలో ఆసీస్ మాజీ ఆటగాడు బ్రాడ్ హాడిన్ మాట్లాడుతూ.. "వార్నర్‌ను తొలగించడం పట్ల ప్రతి ఒక్కరు షాక్‌కు గురయ్యారు. కానీ తను మాత్రం ఎంతో హుందాగా వ్యవహరించాడు.


# రాధేతో లాభాలాశించిన వారికి సారీ చెప్పిన భాయ్






సెకండ్ వేవ్ వినాశనం సృష్టిస్తోంది. ఇతర పరిశ్రమలతో పాటు వినోదపరిశ్రమకు గుదిబండగా మారింది. అన్ని పరిశ్రమల్లో సినిమాల రిలీజ్ లు నిలిచిపోయాయి. కానీ బాలీవుడ్ కండల హీరో సల్మాన్ ఖాన్ తన రాధే చిత్రాన్ని ఎంతో ధైర్యంగా ఈద్ కానుకగా రిలీజ్ చేస్తున్నారు. క్రైసిస్ కష్ట కాలంలో లాభాపేక్షతో కాకుండా తన అభిమానులందరికీ ముందే ప్రామిస్ చేసినట్టే ఈద్ కి ఈ సినిమాని అందిస్తున్నానని .. ఈ కష్టంలో తక్కువ ఖర్చుతో ఇంట్లోనే కుటుంబ సమేతంగా వీక్షించాలని భాయ్ జూమ్ మీటింగ్ లో జర్నలిస్టులకు చెప్పారు. అంతేకాదు రాధే చిత్రంతో లాభాలాశించిన పంపిణీదారులకు సారీ కూడా చెప్పారు సల్మాన్.ప్రస్తుత స్థితిలో దేశవ్యాప్తంగా చాలా మంది సినీ నిర్మాతలు తమ విడుదలలను వాయిదా వేస్తున్నారు. కానీ సల్మాన్ పరిస్థితి వేరు. అభిమానులకు అతడు ప్రామిస్ చేశాడు. తన ఈద్ నిబద్ధతను నిలబెట్టుకునేందుకు సూపర్ స్టార్ కు వేరే మార్గం లేకుండా పోయింది. రాధేను వీక్షణ సేవకు ్గజుజు చెల్లింపుపై అన్ని ప్రముఖ ఖుఎ ఆపరేటర్లపై విడుదల చేయడం సరైనదేనని భావించారు. జీ మద్దతు లేకుండా అతను అభిమానులతో తన ఈద్ నిబద్ధతను కొనసాగించలేనని కూడా మీటింగ్ లో చెప్పాడు. ఈ సమయంలో సినిమాను విడుదల చేయడం చాలా ముఖ్యం. ఎందుకంటే మహమ్మారి కారణంగా ప్రజలు బాధపడుతున్నారు. చాలా మందికి ఆదాయాలు తగ్గాయి. కాబట్టి ఇప్పుడు సినిమాహాళ్ళలో టిక్కెట్ల కోసం చాలా డబ్బు ఖర్చు చేసే బదులు ప్రజలు ఇంట్లో చాలా తక్కువ ధరతో చూడవచ్చు. ఇలాంటి భయంకరమైన సమయంలో ప్రజలకు కొంత వినోదాన్ని అందించాలనుకుంటున్నాను అని సల్మాన్ అన్నారు.ఈ మహమ్మారి ముగుస్తుందని దేశవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయగలమని ఆశతో మేము సాధ్యమైనంత ఎక్కువ కాలం వేచి ఉన్నాము. కానీ అది జరగలేదు. సాధారణ స్థితికి ఎప్పటికి సాధ్యమో కూడా తెలీదు.. రాధే బాక్స్ ఆఫీస్ కలెక్షన్ సున్నా అవుతుంది. అభిమానులు సంతోషంగా లేదా విచారంగా ఉండనివ్వండి. ఇది భారతదేశంలో చాలా తక్కువ సినిమాహాళ్లలో విడుదలవుతోంది. విదేశాలలో కూడా థియేటర్ల సంఖ్య సాధారణం కంటే తక్కువగా ఉంది. కాబట్టి బాక్సాఫీస్ కలెక్షన్ చాలా తక్కువగా ఉంటుంది అని అన్నారు.రాధేను పెద్ద తెరపై చూడలేరని ప్రజలు నిరాశ చెందుతున్నారని నాకు తెలుసు. కొంతమంది ఆడిటోరియంలను బుక్ చేసుకున్నారు .. నా చిత్రాన్ని ప్రదర్శించాలని యోచిస్తున్నారు. కానీ నేను ప్రోత్సహించను.. ఎందుకంటే ప్రజలు సల్మాన్ వల్ల కరోనా సోకింది అని చెప్పడం నాకు ఇష్టం లేదు. ఈ మహమ్మారి ముగిసి థియేటర్లు తిరిగి తెరిచిన తర్వాత ప్రజలు సినిమాను ఇష్టపడితే దాన్ని పెద్ద తెరపై విడుదల చేయడానికి ప్రయత్నిస్తాం అని అన్నారు. మరోవైపు రాధేకు యుఎఈ- సౌదీ అరేబియాలో 700 పైగా షోలు వేస్తున్నాం. ఇది భారతీయ సినిమా చరిత్రలో అతిపెద్ద విడుదలలలో ఒకటి. ఈ చిత్రం విదేశాలలో భారీ ఓపెనింగ్ కోసం సిద్ధంగా ఉంది అని సల్మాన్ వెల్లడించారు.

# ఓటిటి వైపు టాలీవుడ్ స్టార్స్..!




కరోనా ఎప్పుడైతే దేశంలోకి ఎంటరయిందో అప్పటినుండి ప్రతి రంగంలో ఎన్నో మార్పులు జరుగుతున్నాయి. అందులో భాగంగానే సినిమా రంగంలో కూడా చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. నిజానికి ఎక్కువగా మార్పు చెందింది సినీరంగమే అని చెప్పాలి. ఎందుకంటే బిజినెస్ - పాలిటిక్స్ లాంటి వాటిలో మార్పులు సహజంగానే కనిపిస్తుంటాయి. కానీ సినిమా రంగంలో మార్పులు అరుదుగా కనిపిస్తాయి. అందులోను టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోలు - హీరోయిన్స్ మార్పు దిశగా అడుగులు వేస్తున్నారంటే కారణం ఓటిటిలు. దేశంలో కరోనా మొదలైనప్పుడే ఓటిటిల వాడకం కూడా మొదలైంది.ఇదివరకు ఓటిటి అంటే సినిమా థియేటర్స్ లో ఆడిన తర్వాత ఓటిటిలోకి వచ్చేవి. ఓ ఏడాదికి ముందు కేవలం ఇదే ప్రాసెస్ జరిగేది. కానీ ఎప్పుడైతే ఓటిటిల వాడకం పెరిగిందో.. అప్పటినుండి కొత్త సినిమాలు కూడా నేరుగా ఓటిటి రిలీజ్ అవుతున్నాయి. అలాగే ఓటిటిలకు అలవాటు పడిన ప్రేక్షకులు కూడా ఎలాగో థియేటర్స్ ఓపెన్ లేవు కదా సినిమాలు ఓటిటి రిలీజ్ చేయాలనీ అడుగుతున్నారు. అయితే ఈ క్రమంలో స్టార్ హీరోలు - హీరోయిన్స్ ఓటిటి మూవీస్ - వెబ్ సిరీస్ లలో నటించేందుకు సిద్ధం అవుతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. మెగాస్టార్ చిరంజీవి - విక్టరీ వెంకటేష్ కూడా ఓటిటిలో అడుగు పెట్టనున్నట్లు టాక్.ఇప్పటికే బాలీవుడ్ - కోలీవుడ్ అనే తేడాలు లేకుండా యాక్టర్స్ ఓటిటి మూవీస్ లో నటిస్తున్నారు. ప్రోగ్రాంస్ కూడా చేస్తున్నారు. అయితే మెగాస్టార్ చిరంజీవి - అల్లు అరవింద్ కాంబినేషన్ లో ఆహా ఓటిటి కోసం ఓ స్క్రిప్ట్ సిద్ధం అవుతుందని టాక్. అలాగే మెగాస్టార్ కూడా ఓటిటి ఎంట్రీకి సిద్ధంగానే ఉన్నట్లు సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తుంది. అలాగే మెగాస్టార్ తో పాటు విక్టరీ వెంకటేష్ కూడా డిజిటల్ ఎంట్రీ చేయనున్నట్లు సమాచారం. ప్రొడ్యూసర్ సురేష్ బాబు వెంకటేష్ కోసం ఓ ఓటిటి స్క్రిప్ట్ సిద్ధం చేయిస్తున్నాడట. ఆల్రెడీ బాలీవుడ్ లో స్టార్ యాక్టర్స్ అందరూ ఓటిటిలో కూడా బిజీగా నటిస్తున్నారు. మరి టాలీవుడ్ స్టార్ హీరోలు ఎప్పుడు అడుగు పెడతారో అని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్నారు కాబట్టి ఏదైనా కరోనా తరవాతే అని టాక్ నడుస్తుంది.

# భీష్మా దర్శకుడితో మెగాహీరో..?





ఈ మధ్యకాలంలో టాలీవుడ్ ఇండస్ట్రీలో యువదర్శకులు సూపర్ హిట్స్ అందుకుంటున్నారు. ఈ రెండేళ్లలోనే చాలామంది నూతన దర్శకులు ఇండస్ట్రీకి పరిచయం అవ్వడమే కాకుండా మంచి హిట్స్ కూడా ఖాతాలో వేసుకున్నారు. అలా రావడంతోనే హిట్స్ తో వారి సత్తా ప్రూవ్ చేసుకొని స్టార్ హీరోలతో సినిమాలు చేసేస్తున్నారు. ఉదాహరణగా రాధేశ్యామ్ ఫేమ్ రాధాకృష్ణకుమార్.. జిల్ అనే ఒకే హిట్ సినిమాతో పరిచయమై సెకండ్ మూవీ ఏకంగా పాన్ ఇండియా స్థాయిలో ప్రభాస్ తో తెరకెక్కిస్తున్నాడు. అదేవిధంగా డైరెక్టర్ సుజిత్ కూడా రన్ రాజా రన్ హిట్ తర్వాత సాహో లాంటి పాన్ ఇండియా మూవీ తెరపైకి తీసుకొచ్చాడు.అలా యువదర్శకులు ఇండస్ట్రీలో తమ మార్క్ క్రియేట్ చేసుకుంటున్నారు. తాజాగా అదేబాటలో వెళుతున్నాడు యంగ్ డైరెక్టర్ వెంకీ కుడుముల. ఛలో సినిమాతో ఇండస్ట్రీలో దర్శకుడిగా అడుగు పెట్టిన వెంకీ డెబ్యూ మూవీతోనే సూపర్ హిట్ అందుకున్నాడు. అనంతరం నితిన్ హీరోగా గతేడాది భీష్మ సినిమా రూపొందించి మరో హిట్ ఖాతాలో వేసుకున్నాడు. మొత్తానికి తనకంటూ ప్రత్యేక గుర్తింపు దిశగా సినిమాలు ప్లాన్ చేసుకుంటున్నాడు వెంకీ. అయితే భీష్మ వచ్చి ఏడాది గడిచినా వెంకీ తదుపరి సినిమా ఏంటి ఎవరితో అనేది ఇంకా ప్రకటించలేదు.కానీ తాజా సమాచారం ప్రకారం.. వెంకీ మెగాహీరో వరుణ్ తేజ్ కు ఓ కథ వినిపించడం జరిగిందట. అలాగే వరుణ్ తేజ్ కూడా స్క్రిప్ట్ చదివి సానుకూలంగా స్పందించినట్లు టాక్ నడుస్తుంది. మరి ఇండస్ట్రీలో నడుస్తున్న కథనాలను బట్టి డైరెక్టర్ వెంకీ కుడుముల - వరుణ్ తేజ్ కాంబినేషన్ మూవీ దసరా సమయంలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు తెలుస్తుంది. మరి ఈ విషయం పై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. ప్రస్తుతం మెగాహీరో గని - ఎఫ్3 సినిమాలతో బిజీగా ఉన్నాడు. అవి ముగిస్తేగాని ప్రస్తుతం తదుపరి సినిమా ప్రకటించే సూచనలు కనిపించడం లేదట. చూడాలి మరి వెంకీ - వరుణ్ కాంబో తెరపైకి రానుందేమో!

# దిల్ రాజు సతీసమేత అమెరికా యాత్ర అందుకోసమేనా..?

దేశంలో కరోనా ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తన సతీమణి వైఘా రెడ్డి(తేజస్విని)ని తీసుకుని ఇటీవల అమెరికాకు వెళ్లినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. cవకీల్ సాబ్c సక్సెస్ తో హ్యాపీ గా నిర్మాత సడన్ గా భార్యతో కలిసి యూఎస్ ఎందుకు వెళ్ళాడో అని అందరూ డిస్కష్ చేసుకున్నారు. అయితే దిల్ రాజు దంపతులు తమ మొదటి పెళ్లి రోజు వేడుకలని జరుపుకునేందుకు వెళ్లినట్లు తెలుస్తుంది.దిల్ రాజు తన మొదటి భార్య చనిపోవడంతో కొన్నాళ్ళకు రెండో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. గతేడాది కరోనా లాక్ డౌన్ సమయంలో మే 10న తన స్వస్థలమైన నిజామాబాద్ లోని ఓ గుడిలో దిల్ రాజు వివాహం చేసుకున్నారు. అంటే నిన్నటికి వీరి పెళ్లి జరిగి ఒక ఏడాది పూర్తయ్యింది. ఎప్పటినుంచో భార్యతో కలిసి హాలీడే ట్రిప్ ప్లాన్ చేస్తున్న నిర్మాత.. ఇప్పుడు తమ ఫస్ట్ యానివర్సరీని సెలబ్రేట్ చేసుకోడానికి అమెరికాలో వాలిపోయారని తెలుస్తోంది.ఇదిలా వుంటే శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు వరుస ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో cఎఫ్ 2c ఫ్రాంచైజీలో cఎఫ్ 3c సినిమా నిర్మిస్తున్నారు. ఇందులో వెంకటేష్ - వరుణ్ తేజ్ లు హీరోలుగా నటిస్తున్నారు. అలాగే నాగచైతన్య - విక్రమ్ కె.కుమార్ కాంబోలో cథాంక్యూc అనే సినిమా చేస్తున్నాడు. ఇదే క్రమంలో గుణశేఖర్ దర్శకత్వంలో సమంత అక్కినేని నటిస్తున్న cశాకుంతలంc చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు.అలానే దిల్ రాజు తమ ఫ్యామిలీ నుంచి ఆశిష్ ని హీరోగా పరిచయం చేస్తూ cరౌడీ బాయ్స్c.. అవసరాల శ్రీనివాస్ తో cనూటొక్క జిల్లాల అందగాడుc సినిమాలు చేస్తున్నారు. ఇక రామ్ చరణ్ - శంకర్ కాంబినేషన్ లో ఓ పాన్ ఇండియా మూవీని నిర్మిస్తున్నాడు. ఇప్పుడు తమిళ్ స్టార్ హీరో విజయ్ - వంశీ పైడిపల్లి కాంబోలో దిల్ రాజు ఓ ప్రాజెక్ట్ సెట్ చేస్తున్నాడని సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**